R.No.M 3152. Estd. 1930.

జమీన్ రైతు

THE ZAMIN RYOT
A TELUGU NATIONAL KISAN WEEKLY, NELLORE. (S.I.)

సంపుటం 16 | శుక్రవారం - 24-8-45 - నెల్లూరు. | వెల
సంచిక 35 | | 0-1-6

జగత్కథ: చైనాలో యుద్ధంపోయి, అంతర్యుద్ధం మిగిలింది.

చైనాలో యుద్ధం ఆగినా, అంతర్యుద్ధం ఆగలేదు. జంగ్ రాజ్యాన్ని అమెరికా, కమ్యూనిస్టు పాకిస్తాన్ రాజ్యాన్ని రష్యా ప్రోత్సహిస్తూవుంటే, అగ్గి దగ్గారే ఉపాయమేమిలేదు. టి. వి. సూంగ్, స్టాలిన్ దాదాల కుదుర్చుకున్న మైత్రి సంధి ఫలమిదేనా?

పాలస్తీనాలో అమెరికా కల్పించుకోరాదని అమెరికా ప్రెసిడెంటుకు అరబ్బులీగ్ అధ్యక్షుడు హెచ్చరికచేశాడు. ఇదిగాక అరేబియానుంచి ఫ్రెంచి వాళ్లను తరిమి తమపెత్తనం స్థిరంగా ఇంగ్లీషువారు సాగింపదలచిరనివిని, 'ఇస్లాం దయచేయండి, తథాస్తు' అని అరబ్బులంటున్నారట. అరబ్బులనగా వాటికి అరబ్బులు. మరావికి క్రయిస్తవులైనా, వాటికి అరబ్బులే.

జపాను అప్పటికైనా అటంబాంబుదెబ్బకు తేరుకున్నదా? మొదటి బాంబు ఆగస్టు 6న హిరోషిమాపై బడె. నగరమంతా ఆమూలాగ్రం కంపించింది. భవనాలు పేకముక్కలవలె సంకుచితమై మాయమైనవి. సర్వత్రా ఏకకాలమందే మంటలురేగినవి. ఆకాశంలోకి మైళ్లఎత్తున దుమ్ము, ధూళి ఎగిసింది. ఇంకెక్కడి హిరోషిమా? తమచావుకు కారణమేదైనా తెలియకపూర్వమే పురజనులందరు పూర్వపక్షమైపోయిరి. రెండవ బాంబు జైనాకు రవాణా సాగించేందుకు ముఖ్యమైన నాగసాకీరేవుపైబడింది. మరుక్షణమే ఆపట్నం ఏకదమ్ము అదృశ్యమైపోయింది. ఇక 50 లేక 60 ఏండ్లవరకు హిరోషిమా, నాగసాకీ పరిసరాలలో కొన్ని మైళ్ల దూరంలోపల జీవమే పెరగదు. ఈ విధంగా అటంబాంబు ప్రాణులను విస్తువులనేకాక, ప్రాణంకూడా ఇకమళ్లీ అక్కడలేకుండా జేసేసింది. మన నాగరక జీవనంలో సోపాన పరంపర: (1) కూడబెట్టినరాళ్లు (2) విషం పూసిన బాణాలు, బల్లెం, ఖడ్గం, మందిమెరసే యంత్రపు విల్లంబుల్లు, తుపాకులు, ఫిరంగులు, రైఫిల్, రివాల్వర్, బాంబు, లేక ఓసిరే విస్ఫుల్లింగ్, యుద్ధనౌక, జలాంతర్గామి, బాంబులువేసే విమానాలు, 'వాయుదుర్గ' విమానాలు, వి-బాంబు, అటంబాంబు, ఇంకేమి రానున్నదో? ఈ అటంబాంబు ప్రయోగ సందర్భంలో జనించిన కొన్ని అపోహలనుండి, దురూహలనుండి, అనుమానములనుండి అవి ఏవనగా (1) దీనిని యూరప్‌జాతియగు జర్మనీ దురాక్రమణను ఆడచడానికి ఉపయోగింపలేదు. దురాక్రమించిన ఆసియారాజ్యమగు జపానుమీదనే పడవేశారు. (2) అగ్రరాజ్యత్రయంలో ఒకదైన రష్యాకు దీని రహస్యాన్ని తెల్పలేదు. యూరపులో, దూరప్రాచ్యాన కొన్నితావుల తమ ఇష్టానికిలోనై రష్యా వర్తించేటట్లు చేసుకోగలందుకై ఆంగ్లో-అమెరికన్లు దీనిని వినియోగించబోతారు. (3) దీనిని తయారు చేయడంలో డ్యూపాంట్ కంపెనీకి పన్నిహిత సంబంధం కలదు. ఇది అమెరికాలో విషపుగాస్ తయారుచేసే ఒక పెద్దకంపెనీ. దురాశాపరులైన బడావ్యాపారులకు నిలయం. ఇంగ్లీషు ఇంపీరియల్ కెమికల్ కంపెనీతో, జర్మనీ ఐజిఫార్బెన్ కంపెనీతో కలిసి విషపుగాస్ ఉత్పత్తిచేసి, లోకానికి దాన్ని పంచిపెట్టినవి. ఇది పెన్నర్‌బ్రాక్వే విరచిత 'రక్తపుపెట్టె' అనే గ్రంధంలోగలదు.

ఇట్లా ఎక్రెహెన్‌ద్దు తర్వాత పేట ఎర్ల్‌బ్రౌడర్. నాటితో యుద్ధం ముగిసింది ఎక్రెహెన్‌బస్తను నోడు మూయుచున్నారు. అమెరికా బడా వ్యాపారులతో పని తీరింది. అక్కడి కమ్యూనిస్టు నాయకుడుగు బ్రౌడర్ను పీకి నొక్కేశారు. 15 ఏండ్లుగా బ్రౌడరే పార్టీ, పార్టీయే బ్రౌడరుగా అమెరికా కమ్యూనిస్టు లోకంలో సాగింది. కమ్యూనిస్టు పార్టీని రద్దుచేసి కమ్యూనిస్టు అసోసియేషన్ పెట్టినపుడు, కమ్యూనిస్టు ప్రపంచమంతా దానినిగ్రహించింది. కమ్యూనిస్టు అంతర్జాతీయ సభన్ని అంతులేకుండాజేసిన స్టాలిన్‌దాదా చర్య వన్ను పునఃతర కార్యమేగదా? బ్రౌడరింకా పార్టీని రద్దుచేయకముందే చెన్నపట్నంలో ఒక కామ్రేడ్ ధీరితోద్ధాన తలపెట్టింది. ఆ ప్రతిపాదనపై వాదం జరిగినపుడు బ్రౌడర్‌సూచన అమోఘమని కమ్యూనిస్టు పెద్దం చిన్నలందరి అభిప్రాయమైనట్లు. అతరునాకు కర్తవ్యమంతేనేను? అటంబాంబుకు ముందే కొంత చెడిసింది. దానిఫలిత పరిమితాన రష్యా-అమెరికాలకు లోలోన సంబంధం మరింత చెడినట్లు వినికిడి. వనక ఇక బ్రౌడర్ చంపలేసుకుని తను ముమ్ము చెప్పిందంతా తప్పని ఒప్పుకుని, మళ్లీ వెనక్కు అంతర్దృష్టి కొట్టమని మాస్కో తాకీదు ముట్టినట్లువున్నది. ఆత్మగౌరవం జాతీయభావం పూర్తిగా చాపనందున బ్రౌడర్ ఎదురుతిరిగాడు. ఫాస్టర్ ఆయువస్థానే పీఠాధిపతిఐనాడు. ఫాస్టర్, రాజ్యమింకెంతకాలమో? గాంధిమిత్ర లూయి ఫిషర్ మాస్కోలో ఫాస్టర్ను ఒక పర్యాయం అడిగినాడు: 'రష్యన్లు చెప్పినట్లల్లా ఆడవలసిన కర్మం మీకేం దాపురించిందయ్యా?' 'ఏమున్నుందా, మన రెండుకు విజమే నాకదుపు తగ్గమంటునేవుంది. ఇక ఏమను కొని లాభంలేదు. ఎల్లనోటకట్ల తలొగ్గి నడుకు పోవాలేవని ఫాస్టర్ సమాధానమిచ్చాడు. ఇది 'మెన్ అండ్ పాలిటిక్స్' గ్రంథస్థం.

జమీందారీపద్ధతి పోవచ్చు

అనకాపల్లిలో శ్రీ ప్రకాశంపంతులుగారి అభిభాషణ.

"మీ ప్రభుత్వం మీకు తిరిగివస్తే జమీందారీ విర్లేగాదు, గవర్నమెంటు జిరాయితీ బిల్లుగూడ వస్తుంది. జమీందారీపద్ధతి పూర్తిగా పోవచ్చు" అని శ్రీ ప్రకాశంపంతులుగారు జమీందారీ బిల్లునుగురించి అదగ్గా అనకాపల్లిలో చెప్పారు.

జమీందారీపద్ధతి పోవాలి

(బెంగాల్ ఫ్లాడ్‌కమిషను)
1940 రిపోర్టు.

పర్మనెంటు సెటిల్‌మెంటు విధానము యీనాటి పరిస్థితులలో ఆచరణీయముగ లేదు. జమీందారీవిధానము లోపభూయిష్టమై, జాతికేవిధముగాను ఉపయుక్తముగ లేదు. కాన జమీందారీవిధానమును రద్దుపరచి, జమీందారీరైతులనుగూడ రైత్వారీ రైతులవలె, ప్రభుత్వంతో ప్రత్యక్షసంబంధంగలవారినిగ చేయవలెను. ఇట్టి పెద్ద మార్పుజరగాలేగాని 'ఉపశాంతిమందులు' పనిచేయజాలవు.

ఐతే, జమీందారులు, యితర మక్తాదారులకు, నికరాదాయమునకు పదిరెట్లు మించని పరిహారం యివ్వవలెను.

స్వంతకమతముల, కూలియిచ్చి సాగుచేయుంతే భూములలోగూడ కొంతభాగమును జమీందారీక్రిందనే పరిగణించి పరిహారమిచ్చి, ప్రభుత్వం స్వాధీనపరచుకోవలెను. మిగతా స్వంత కమతములకు జమీందారువద్ద శిస్తుల వసూళ్ల చేయవలెను.

ఎన్నికలు: ఓటర్ లిస్టులు

ఎన్నికలు జరుగనున్నాయి త్వరలోనే. కేంద్ర రాష్ట్రీయ శాసనసభల ఓటర్ల జాబితాలు తయారుచేస్తున్నారు గూడా.

అక్టోబర్ 31 లిస్టుల ప్రకటనరాబట్టి ....

ఆ తేదీలోపు. మీకు ఓటింగ్ అర్హతవుంటే, వెంటనే దరఖాస్తు పెట్టుకోండి. ఓటు పోగొట్టుకోవద్దు. "ఓటుతో స్వేచ్ఛ కోటపట్టవచ్చు" సుమా!

కాంగ్రెస్ కార్యదర్శి ఆచార్య కృపాలానీగారు అర్హతగల వారందరూ ఓటును సంపాదించుకొనేట్లు చూడాలని కాంగ్రెస్ సంఘాలకు హెచ్చరికచేశారు.

మూడవ ప్రపంచయుద్ధం

దీనికప్పుడే పునాదులు తయారైనవి. బ్రిటిష్ విదేశాంగమంత్రి బెవిన్ భాషణం సూచించే మార్గమదిగదా? ఈరాన్, దర్బల్, డెవిడాగారల విదేశాంగ రాజనీతి ఒకటేనని స్థిరపడింది. అంటే సామ్రాజ్యవాదం, సంకుచితవాదుల రాజ్యమింకా సందే దేశముల ఇక్కాడి....

గాంధీజీ ఉపవాస గండం

హరిజనాభ్యుదయము, అస్పృశ్యతా నివారణం విషయమై అహర్నిశలు ఆలోచనయందుగల మహాత్ముడు మరొకమహత్తర ప్రాయోపవేశం, హరిజనులకొరకై ప్రారంభించునాడట.

ఆ వుపవాస తల్లికి తాను ఆహుతియైనసిమ్మట, ఆదేమాదిరి దేశమంతటా వరుసవరుసగా ఒక్కొక్కరూ వుపవాసాలుచేసి, అస్పృశ్యత నివారింపబడేవరకు, ఆహుతి అవుతుండాలట. ఈ విధంగా మహాత్ముని ఆలోచన నడుస్తున్నది. మహాత్ముడు, ఇతరనాయకుల మతాలకు హిందూసంఘంబాధ్యురాలుగాకుండాలంటే- వెంటనే అస్పృశ్యత పోగొట్టండి. లేకుంటే "మహాత్ముని మరణముకు హిందూసంఘం మూలహేతువు" అని నల్లటి అక్షరాలతో చరిత్రకారుడు లిఖిస్తాడు.

హిందూమహాసభగూడ పోరాటతత్త్వం అలవరచుకొంటున్నది. దీనికి నాందీప్రస్తావనే, ఢిల్లీసమావేశంలో "విదుదలవిసర్జనతీర్మానం"

హిందూమహాసభ కేవలం హైందవ మతసంస్థ గాదట. హిందూమహాసభలో భారతదేశ అఖండత్వమునాశించు అన్ని కుల, మతాలవారు సభ్యులుగాచేరవచ్చునట. అంటే ఇది అఖండభారత (అంటీ - పాకిస్థాన్) రాజకీయపార్టీయన్నమాట.

బెంగాల్ అంతటా గవర్నర్ "స్వపరిపాలన" పోవాలని అందోళన జరుగుతుంటే, బెంగాల్ గవర్నర్‌మాత్రం కాలవాహిని కెదురీదు తున్నట్లుంది! అర్ద్వయిజర్లను నియమించి, సెక్షన్ 93 ఖాయంచేశాడు. బడా ఇదెన్నాళ్లలెంది.

వచ్చే ఆకురాలు కాలంలోగా అన్ని రాష్ట్రీ, కేంద్ర శాసనసభలకు ఎన్నికలు జరుగుతాయని వైస్రాయి ప్రకటించాడుగా! వేవెల్‌ను అందరూ నమ్మన్నారు. అతిత్వరలోనే అందరూ పెట్టారు గూడా.

ఆహారపదార్థముల పరిస్థితి అత్యస్థిరంగా వున్నా, సరకుచేయక, బెంగాల్ ధాన్యాన్ని యితర ప్రాంతాల కెగుమతిచేయటం జరిగిపోతున్నది. ఇది మరొక మహాకాటకముకు ప్రాతిపదికయగును. అని కాంగ్రెసు నాయకులు పి. సి. ఘోష్, కిరణ శంకర రాయి, హిందూసభ శ్యాంప్రసాదు, బెంగాల్‌పురిహక్కుగారల హెచ్చరిక.

బర్మా- మలయాలలో భారత జాతీయసైన్యం ఏర్పర్చరి సుభాష్‌బాబు యాజమాన్యమున. ఈ సేనాధిపతి మోహన్‌సింగ్. ఈతని 'జాతీయభక్తి'కి జడిసి జపాను అమాంతం మాయంజేసిందియున్ను. ఇదే ఆసైన్యం జపాను కీలుబొమ్మ సేనగాదనినిరూపిస్తుంది

ఐతే ఈసైన్యం జపానుసాయంద్వారా స్వరాజ్యం సంపాదించబోవటం పొరపాటు నిజమే. కాని వారు దేశభక్తిపూరితులై మాత్రమే అట్లు చేశారు కాబట్టి అట్టివారిని శిక్షించటమంటే భారతదేశమునే శిక్షించినట్లవుతుంది" అని పండిత జవహరిలాల్ నెహ్రూగారన్నారు.

దీనివిషయమై కేంద్రప్రభుత్వం తీవ్రంగా ఆలోచిస్తున్నది. త్వరలో ఒక ప్రకటనచేస్తారట.

ఎల్లుండే యాలం

స్టోన్‌హౌస్‌పేట మెయిన్‌రోడ్డుకు, చెట్లింగులరోడ్డుకు మధ్య
రేబాలవారి తోటలో మంచి ఇంట్లజాగాలు
(పరియగిరివారి తోట)

యింకా 80 నివేశనాలున్నవి.

26-8-45 తేదీన అక్కడే యాలం.

మంచి నీళ్లు,
మంచి గాలి.

ఇంకా వివరాలకు పరస్పరులకు:
రేబాల పట్టాభిరామరెడ్డి
స్టోన్‌హౌస్‌పేట, నెల్లూరు.

రేబాల పట్టాభిరామరెడ్డి
రేబాల లక్ష్మీనరసారెడ్డి
రేబాల సుబ్బరామిరెడ్డి
రేబాల దశరథరామిరెడ్డి

నెల్లూరు డిస్ట్రిక్టు మునసబు కోర్టులో
E.P. 11/43. O.S. 327/30.
వాదిగారు: వెంకటగిరి రాజాగారు
ప్రతివాదు్లు: 2 కట్టి మెహిదీసాహెబు
... 3. మహమ్మద్ మొహిదీసాహెబు
సాకిన్ ఓమూలంవారిపాలెం- నెల్లూరుపేటడివిజన్-
పదరు నెంబరు డిక్రీ బాకీగాను వాదిగారు జప్తు చేయించి వుంచు మీ బాబూరు స్థిరాస్తిని వేలం వేయించువిషయంలో మీకు యేమయినను ఆక్షేపణ వున్న యెడల 30—8—45 తేదీ వుదయం 10 గంటలకు కోర్టుకు హాజరై తెలుపుకోవలెననిన్నీ.
వి. వేదాంతాచారి, అడ్వొకేటు, నెల్లూరు

గుంటుపల్లె పంచాయతీ కోర్టులో
దావా నెం 4/44.
వాది: చీమలదిన్నె మాలకొండ్రాయుడు
ప్రతివాది: బొట్లగూడూరు మాలకొండ్రాయుడు
పైనబడిన వాది ప్రతివాదిమీద బాకీనిమిత్తం దావాచేయబడి 15—9—45 తేదికి వాయిదా వేయబడియున్నది. ఆక్షేపణయున్న ప్రతివాది ఆసాకు పైకోర్టులో తెలుపవలెను.
వి. శంకరయ్య, ప్రెసిడెంటు.

ఇంద్రజాల మహేంద్రజాలం
ఈగ్రంథంలో యోగదృష్టి, యంత్రములు, గారడి, హస్తలాఘవం, పేక తమాషాలు, మనుష్యుని మాయంచేయుట, మామిడిచెట్టుపుట్టించుట, శీవపమారి, శరీరంతేలితల మాట్లాడుట, గాలిలో మనుష్యునివిడుట, మొ॥ వినోదవిద్యలున్నవి. దీనిచే మేజిక్ చేయగలరు. వెల రూ. 4.
వి. పి. గా పంపము, డబ్బు ముందువంపండి.
పి.ఆర్. జనార్థనంనాయుడు, ఒంగోలు.

డాక్టర్ పెంచల్స్
చర్మరంజన్
(రిజస్టర్డ్)
చర్మరోగములకు
చర్మరంజన్ డిపో నెల్లూరు.

సుధా చంద్రిక.
"అన్ని శగలను అద్భుతముగ తగ్గించును"
అన్ని చోట్ల దొరకును.
క్షీరసముద్రం ఫార్మసీ, రాజమండ్రి.

రేపే ఆంధ్రకేసరికి సింహపురి సన్మానం:

టవును హాలు ఆవరణలో, సాయంత్రం 7 గంటకు బహిరంగ సభ

అదాల గోపాలమువర్చి నాయకుని సందేశం వినండి.

నెల్లూరులో ప్రకాశంపంతులు కార్యక్రమం

—:o:—

25—8—1945

ఉ॥ 12.0 గంటకు యక్సుప్రెస్‌లో మద్రాసునుండి వస్తారు

మధ్యా॥ 1.0	..	శ్రీ కస్తూరిదేవి గరల్సుహైస్కూలు
1.15	..	అనాధ శిశుశరణాలయం.
2.20 – 2.45		కాలేజీలో న్యాయవాదుల సన్మానం.
2.45 – 3.30		విద్యార్థుల సన్మానం కాలేజీలో—
3.30 – 4.15		టీపార్టీ కోమలవిలాస్ మిద్దెమీద హోటల్ అసోసియేషన్‌వారివల్ల.
4.40 – 5.0		కలప యినుము వర్తకుల సన్మానం సంతపేట.
5.30 – 6.30		స్టోన్‌హౌసుపేట.నవాబుపేటవర్తకులసన్మానం బతా రామయ్యగారి మిద్దెమీద.
6.30 – 7.0		వర్తకసంఘాల సన్మానం జిల్లా కాంగ్రెస్ అసెంబ్లీ కార్యవర్గసమావేశము పురమందిరం మిద్దెమీద.

7 మొ. 9 పౌరసభ పురమందిర ఆవరణలో.

26—8—45

ఉ॥ 7.30 గ॥		చినచెరుకూరు.
9.3	.. ..	హరిజన, యానాదిహాస్టలుస్థాపన
సా॥ 3.0	..	కావలి ప్రయాణం.
7.0	..	కావలిలో పౌరసభ.

సుభాష్ చంద్రబోసు

ఈయన 'అజాద్ హింద్' సైన్యాధిపతి హబీబుర్ రహమాన్ సాహెబ్‌తో కలిసి ఆగష్టు 16 న సింగపూరునుండి టోకియో వెళ్లే త్రోవలో విమాన ప్రమాదం జరిగి గాయపడెననీ, తరిమిలాన ఆగష్టు 18 న టోకియో ఆస్పత్రిలో చనిపోయెననీ జపాన్ రేడియోలో ప్రకటించారు.

రెడ్డిజనసంఘ
రజతోత్సవం - మహాసభ

నెల్లూరులో - సెప్టెంబరు 9, 10 తేదులు

రజతోత్సవ అధ్యక్ష్యం: మునగాల సంస్థానాధిపతులు
మహాసభాధ్యక్షత: శ్రీ గద్వాల మహారాణిగారు
ప్రారంభకులు: డా॥ సర్. కట్టమంచి రామలింగారెడ్డిగారు

★

పైమహాసభ, రజతోత్సవాలు సెప్టెంబరు 9, 10 తేదులలో నెల్లూరు పురమందిరాన జరుగును రెండు కార్యక్రమములకూ పైవారు అధ్యక్ష్యం వహింతురు.
కె. రామసుబ్బమ్మ సురవురం ప్రతాపరెడ్డి, టి. రామలింగారెడ్డిగారలు సభలో మువన్యసింతురు. 9 తేది రాత్రి కవికోకిల దువ్వూరు రామిరెడ్డిగారి 'మీరాబాయి' నాటకాన్ని ప్రదర్శింతురు.
నెల్లూరుజిల్లావారుమాత్రం ఆహ్వానసంఘసభ్యులుగా నుండవచ్చు. ఆహ్వానసంఘ సభ్యత్వ రుసుము రు 10 లు. ఇతరజిల్లాలవారికి ప్రతినిధి రుసుము రు 3 లు.

మేనకూరు ఆదిశేషారెడ్డి, కార్యదర్శి.
తిక్కవరపు రామిరెడ్డి, ఆహ్వానసంఘాధ్యక్షుడు.

గమనిక:—నెల్లూరున బస వసతియేర్పాట్లకు ముందుగా కార్యదర్శికి తెలుపండి.



నెల్లూరు ముచ్చట్లు

లకీబోర్డు

ఎగ్జిబిషన్ పూర్తిగా లకీబోర్డుకుమారింది. ఇవ్వాళ జరుగుతుండేవి సిజాబోర్డు బాల్‌బాక్సు, ఓక్‌రాళ్ళు.

సిజాబోర్డు, బాల్‌బాక్సు యీ రెండింటిలో 6 కలర్సువుంటవి. ఆటగాడు ఒక కలర్‌లో డబ్బులు, రిజల్ట్సుకు 3 మాటింగులే యిస్తారు.అంటే 3 రంగులమాత్రమే కొట్టగలడు. కొట్టినదానిలో తాను పెట్టినరంగు తగిలితే ఆడు. ఇందులో విషయమేమంటే 6 రంగులుంటె 3 మాటింగ్సుయివ్వడం 3 రంగులను సొంతగాడు ముందుగానే ఆక్రమించుకున్నాడన్నమాట. అంటె ఆటగాడు ఒడ్డినదానిలో సొంతగాడు ముందుగా 50% బనుపుకొని మిగతా 50% కు తాను పందెంఒడ్డి ఎవరికివస్తే వారు తీసుకుంటారు, కాబట్టి యిది ధామ్బుగేమ్సు ఇవి ఆడతగనివి.

ఈ కారణంవల్లే లక్కీబోర్డులు పెట్టబడేది. పల్లెకూడు లూటీచేసేది. వచ్చినట్టు ఎక్కడ నన్నా విన్నామా? పోయినట్టేగదా అనుకునేది.

క్రిందచూడండి. మాకు తెలిసినంతవరకు పోగట్టుకున్నది మామూలుగా—

18 తేది	డి. వెంకయ్య	100-0-0
..	అల్లూరు సుబ్బరామిరెడ్డి	250-0-0
..	దొర్నాదుల దశరథరామశెట్టి	400-0-0
..	దుంపా వెంకటసుబ్బారెడ్డి	30-0-0
19 తేది	జయలక్ష్మి & కో. నెల్లూరు	660-0-0
..	కరనూతల నారాయణ	75-0-0
..	దుంపా వెంకటసుబ్బారెడ్డి	20-0-0
20 తేది	బండారు సుబ్బులు	50-0-0
..	ఎదనపర్తి బాలిరెడ్డి	150-0-0
..	జయలక్ష్మి & కో	500-0-0
..	కరనూతల నారాయణ	100-0-0
21 తేది	బండారు సుబ్బులు నెల్లూరు	100-0-0
22 తేది	కంతికట్టు శంకరయ్య	25-0-0
..	బండారు సుబ్బులు నెల్లూరు	50-0-0
..	రంగుల వెంకటసుబ్బయ్య	60-0-0
..	యం. మస్తాను	20-0-0
..	బశెట్టి	150-0-0
23 తేది	జయలక్ష్మి & కో	800-0-0
..	బశెట్టి	60-0-0

యివిగాక మా చెవుకు రానివెన్నో!

ఇందులో పితక లేట్లాటమాదిరి ఇంకోటేమిటంటె సైడ్ (Side betting) లేవన్నారు. దీని విషయం చెప్పేముందు దబ్లింగంటే ఏమిటో తెలుసుకోవాలి. ఒక రంగుమీద ఒక ఆటగాడు రు 10 లు ఓడినాడనుకోండి. రెండోసారన్నా అరంగు తగులుతాదనే ఆశతో గతపర్యాయం ఓడిందిగూడ గెల్చుకోవాలనే వుద్దేశంతో యీసారి ఆరంగుమీద రు 20 ఒడ్డుతాడు. మరలపోతే 40 రూ. ఒడ్డుతాడు ఆప్రకారం పోతూ మేక్జిమం(150 రూ.) వరకు వెళ్లతాడు. అదే సమయంలో ఆరంగుమీదే ఇంకొకడు దబ్లింగ్‌చేస్తూ వస్తాడు. ఒకఆటగాడు మేక్జిమం దబ్లింగ్ (150) కు వచ్చినపుడు సొంతగాడు రెండోవాడిని ఆరంగుమీద ఒడ్డుటకు అవకాశమివ్వకుండా అడ్డుపడుతాడు.దానికే సైడ్ బెట్టింగ్ లేదంటాడు సొంతగాడు. ఇది సొంతగాడి రక్షణకోసమే. అంటె యిన్నిపర్యాయములు ఒకరంగు ప్రైజ్‌గాకుండావస్తే ఈసారన్నా ఆరంగు తగులుతుందేమోనని. సొమ్ము తనది పోతుందేమో అనే సందేహం. అంచేత సైడ్ బెట్టింగు లేదంటాడు అసలు యీలాటి దామ్బుగేమ్ అన్నప్పుడు యీవిషయం మనకెందుకు?

ఓక్‌రాళ్ళు: ఒకదానిమీద ఒకటి కొన్నికొయ్యసీసాలు అరేంజిచేస్తారు. వాటిని కొంతదూరంలోనుండి బాల్సుతో కొట్టవలె. ఇది స్కిల్‌గేమ్ అని చెప్పవచ్చు.

బాల్‌బాక్సు తప్ప మిగతా ఆటలన్నీ మూసింది ఎత్తివేస్తున్నారు. బాల్‌బాక్సులోనేవుంటే వాటంతా సొంతదారుకు ఎక్జిబిషన్ నామకార్థం. యిది అప్పలంతో మైమీనాబజార్, రాగులోరుడు. రాడీయుకూడేస్తాననీ, మొన్నటి సైడ్ బెట్టింగులోవచ్చిన తగాదా చిన్నతగువులాటగామారి పేసేజుమీదకే మాకాలు. ఇదే దీనికి తార్కాణం.

సిజాబోర్డు గురించి ఆయుతావి రంగారెడ్డివచ్చిందిమూడి ఆట నిలిపివెయ్యటం. దానిమీద పెద్ద పంచాయితీ ఒకరోజు.

మున్సిపలుకు యీ లక్కీబోర్డువారు దినానికి రు 4 రూపాయలు యిస్తారట. అది చాలదని ఒకరోజు తగువు.

పిచ్చిరెడ్డిని సుబ్బులు తిట్టాడనీ అందుమీదట కొట్లాట ఒకరోజు. తప్పులేవడమేగాక ఈవిధంగా ప్రతిరోజూ ఏదోఒకసంఘటన జరుగుతున్నది.

ఇదిగాక యీపూర్వం యిదివరకు లకీబోర్డుపెట్టగా యిదే ఆటలు దామ్బుగేమ్సుఅని జైనెస్సుపెట్టక్కావి ఆటలు నిలిపినారే ఆప్రొప్రయిటరు గురువారం వగయిరాలు కలెక్టరువద్ద ఆక్షేపించుటను ప్రయత్నించినట్లు, వాళ్ల అడ్డుపడకుండుటకు 0—4—0లు భాగం వాళ్లకుగూడ యిచ్చేటట్లు ఏర్పాటట. యిదంతా దొంగలుదొంగలు పూళ్లు పంచుకుంటున్నట్లుగా కనిపిస్తుంది. అధికార్లు యీలాంటి దోపిడిజూదాలకు లైసెన్సులు యివ్వడం తగనిపని. యీ సమయంలో ప్రజాప్రభుత్వాలేవుంటె యీలాంటి ప్రజలదోపిడి జూదాలు ఆడనిచ్చేవారా? ఇప్పటికైనా చేర్మెన్,వైస్ చేర్మెన్ ఏ.సి. సుబ్బారెడ్డి, పైడా సుబ్బరామయ్య, కా.రా. నారం, వెన్నెలకంటి రాఘవయ్య గారలు కలెక్టరును మీట్‌చేసి పున్నవిషయాలన్ని చెప్పి యీ దోపిడిని వెంటనే మాన్పింతురని ప్రార్థన.

అవీ - ఇవీ

కోట నవరితెప్పారుకు 3 సాలకిప మాళాయం వేశారు సెషన్సుజడ్జి.

* * *

మోపాడు ప్రాజక్టు మూనన్ట్రైజరుకు మార్చుటకు పితట్టుబొడిచేది యింకా తెలిసినట్టులేదే!

* * *

"దొంగలున్నారు జాగ్రత్త"

హిందూమహాసభా భవనంలో 12 తేది జరిగిన హరిజన సహపంక్తిభోజనంలో ఉత్సాహంతా వచ్చిసొరకాయలునరికే దొంగలంతా తప్పుకున్నారు. మాటలకు చేతలకు చాలా దూరంలేండి! పొట్టి శ్రీరాములుగారి హరిజనభక్తికు జై.

* * *

ప్రభుత్వ విజయమందుకుల నెల్లూర్లో సూరా మోగినవి. దక్కెరరెడ్డి, దుంపూరు శెట్టిగారల పేదల అన్నదానం, సిద్దవరపువారి బడిపిల్లల కోటి తీపు, జిల్లా ప్రభుత్వం వస్త్రదానం, ఖర్చులకు ఇతర దాతలతోటి లకీబోర్డువారి రు 500 విరాళం, మహబూబ్‌సాహెబ్‌గారి నల్లమందుకాల్చులు. మాలకొండారెడ్డిగారి అనర్గళ, అమోఘ, అసంబద్ధ, ఉపన్యాస ధారాప్రవాహం. యీ కార్యక్రమానికి వన్నె తెచ్చినవి.

* * *

యానాది, యెరుకుల బాలికలహాస్టలు సంబంధం వదలుకున్నానని గుప్తగారు చెపుతున్నారు. గుప్తాగార్ని కొందరపాకి అన్నా ఆయన తప్పేదాంట్లో సత్యమున్నది. హాస్టలు చెడిపోతుందని అపర్యాలు వదలకోవచ్చునా? యీలాంటి విషయాల్లో ఆవేశానే ఉండాలెగాని అంత్యంలో తీర్పలేము. వరిపాలకులు ఎరుకల, యానాది, దర్గాయానాది బాల, బాలికల ఏకభోజనసమస్యను వచ్చే సం॥ ప్రారంభంలోనే గట్టి పట్టుదలతో తీసుకుంటారని ఆశిస్తున్నాము. ఇట్టి పబ్లికు సంస్థలలో వ్యక్తిగత యీర్ష్యాసూయలను, సమిష్టి ప్రయోజనాలవల్ల చొప్పించకుండురుగాక.

* * *

6 తేది కాలేజీలో ఏ. సి. రెడ్డిగారి అధ్యక్ష్యాన జరిగిన సభలో అన్నామలై అధ్యాపకులను పుదుహాల్‌గారు ఇండియన్ ప్లానింగును గూర్చి ఉపన్య

(కొరవ 7.వ పేజీలో)

విమర్శనాతరంగాలు

చేనేతకు చేటుతెచ్చే కంట్రోలు వద్దు

నిద్రపోతున్నవాళ్ని మేల్కొల్పవచ్చు. కాని నిద్ర పోతున్నట్లు నటిస్తున్నవాళ్ని మేల్కొల్పటం కష్ట సాధ్యం. అల్లే ఏమీతెలియని మూర్ఖునకు సరైన విషయం తెలియజెప్పవచ్చు. కాని "తెలిసీతెలియని నరుదెల్ప బ్రహ్మదేవునితరమే" అని భర్తృహరి పలికినట్లు "మిడిమిడి జ్ఞానంతో మిడిసిపడే మన కమ్యూనిస్టులకు" సరైన విషయం తెలియచెప్పా లనంటే ఆ స్టాలిన్ దేవుడు తప్ప బ్రహ్మదేవుని తరముగూడ గాదు.

బెజవాడలో డాక్టర్ పట్టాభిగారు 'ఆంధ్రపరిశ్రమ లలో' విషయమై ప్రస్తావించిన ప్రసంగం సరిగా రిపోర్టుకాలేదో భగవంతుడా అని నెత్తినోరు కొట్టు కొని అరుస్తున్నా, కామ్రేడ్లు వినిపించుకోరు. ఆమాట వినిపించుకుంటే యెట్లామరి: పట్టాభిగారిమీద రాళ్లు విసరటానికి వీలు ఏదుగా?

ఒక్క యీవిషయమేగాదు. జవహరిలాల్ నెహ్రూ, ఆచార్య కృపాలనీ, ఆజాద్ మున్నగు జాతీయ నాయకులంతా అహింసగాని, హింసగాని, ఆగస్టు వీరుల నభినందిస్తూ, భారత వీరులుగ పూజి స్తుంటే, ఆవీరులను వీరరసం నూరిపోసిన రంగా లాంటి నాయకులను యింకా సిగ్గులేకుండా దూషి స్తారు; నాయకులేమంటే వారికేంలెక్క వారి 'వి.నాయకుడు' స్టాలిన్ "మీ జాతీయోద్యమాన్ని సేవించండి" అని ఆర్డరివ్వనంతకాలం?

* * *

చేనేత కార్మికులు, నేత వస్త్రములధర కం ట్రోలుకూడదని కోరటం తప్పు అంటున్నది. యిన్నాళ్లుగా ఒక్క కమ్యూనిస్టులే అనుకు న్నాం. కాని ఆంధ్రపత్రిక గూడ మాత్సుంగా కంట్రోలు వ్యామోహంలో పడింది. ఇదే వైపరీత్యం.

చేనేత పనివారు కంట్రోలు వద్దనటంలో ధర్మం లేదా అనే విషయం తెలుసుకోవటానికి ప్రయత్నిం చక, కేవలం కొనుగోలుదారు దృష్టితోనే పరికించ టం అధర్మం. ఆహార పదార్థాలను మిషతో, పంటల ఉత్పత్తిదారులగు రైతులకు నష్టకరమగు రీతిగ ఆహారపదార్థాల ధరలు కంట్రోలు చేయాల నటం యెంతనభటో, చేనేత వస్త్రములధర కంట్రోలు చేయాలనటమూ అంతేనడని గ్రహించనంతకాలం. అంటే వస్తువుత్పత్తిదారుల యోగక్షేమాల నభిల షించ నంతకాలం. సమస్యను సమగ్రంగా పరిష్క రింపజాలం అని యెరుంగుట అవసరం.

కంట్రోలువద్దని చేనేతవారనటానికి కారణాలేమో చూదాం. నూలుధరలు కంట్రోలుచేశారేగాని కంట్రోలు ధరకు నూలు దొరకటంలేదనుమాట అనేకరకము లైన, వివిధ వస్తువులధర కంట్రోలు చేయబడినా, కంట్రోలుధరకు కొనలేకపోవుచున్న మనకు ఆశ్చ ర్యం కల్గించదు. బ్లాక్ మార్కెట్ నిత్యజీవనంలో సర్వసాధారణమై పోయింది.

పనికిపోయి-ఒక్క మగ్గంమీదే జీవనాధారంనట్టు చేనేత కార్మికుని కుటుంబం పోషింపబడాలం టే. ఆమగ్గం సంవత్సరంపొడుగునా ఆడుతుండాలనిం డే. కాని యీనాడు 'నూలురేషనింగ్ స్కీము' క్రింద అందుకవసరమైనంతనూలు లభించుచున్నదని ఎవ్వ రైన గుండెమీద చేయివేసుకొని చెప్పగలరా? నూలు రేషను లెక్కలలోచేరని మగ్గములమాటటుండనివ్వి, నూలురేషను లభిస్తున్న మగ్గాలకుగూడ, యీనాడు సప్లయి అయ్యేనూలు (రేషను కార్డులో సమోదైన నూలే నెలకు 15 రోజుల పనికిరాలేదు) వారంరో జులు నేయుటనికి సరిపోవటంలేదని నేతకార్మికులు మొర్రలా గగ్గోలు పెడుతున్నారు.

ఈక్రింది లెక్కలు చూస్తే తెలుస్తుంది చేనేతవారి విరుద్యోగపరిస్థితియున్ను, ఇట్టిస్థితిలో కంట్రోలువల్ల యేర్పడే విషమస్థితియున్ను ఈ లెంకెలు విశాఖ జిల్లాకు సంబంధించినవే ఐనా, దాదాపు యిదే పరి స్థితి (ఇంకను విషమతరమే) మొల్లెడలా యేర్ప డివుంది.

విశాఖజిల్లాలో 25 వేల మగ్గములున్నాయి. కాని ప్రభుత్వ లెక్కలలో మగ్గముల సంఖ్యలోగూడ వింతా మోసంజరిగింది. 16 వేల మగ్గములే నమోదైనాయి ఆలెక్కప్రైనా నెలరోజులపనికి సరిపడునూలు యిస్తు న్నారా అంటే అదీ కున్యమె. 1350 బేళ్ల నూలు మాత్రమే కోటాగా నిర్ణయించారు. ఈ అన్యాయా లటుంచి. ఆ కోటామేరకైనా నూలు సప్లయిచేయ బడుతున్నదా అంటే అదీహాస్యమే. గత మూడు మాసములలో నెలకు సగటున 600 బేళ్లకు మించి సప్లయికాలేదని జూలై 26 నుండి ఆగష్టు 2 వరకు ఆ జిల్లాలో పర్యటనచేసిన శ్రీ కానిస బసవరాజు, అక్కిం కోటయ్య, జగన్నాధరావుగారలు ప్రకటి స్తున్నారు.

పోనీ యీ లెక్కప్రైనా చూడండి. ఐదు తాలూ కాల నూలు సప్లయికి అనకాపల్లి సెంటర్ ఈ సెంట ర్ పై ఆధారపడియుండే 8390 మగ్గాలకు, నెలరో జులపని వుండాలంటే నెలకు 1080 బేళ్ల నూలు కావలసియుండును. కాని అట్లు సప్లయి అవుటు న్నదా? ఏప్రెల్ లో 201, మేనెలలో 340, జూన్ లో 198 బేళ్ల నూలుమాత్రమే సప్లయి అయింది.

ఈపరిస్థితిలో కంట్రోలు ప్రవేశపెట్టటమంటే వారంరోజుల కృషివల్ల వచ్చే కంట్రోలులాభం 20% తో నెలరోజులు కుటుంబాన్ని పోషించుకోవాలన్న మాట: ఇది మానవ సాధ్యమా?

నెలరోజులు చేతినిండా పని కల్పించి గౌరవ భాజనమగు (కూలి) భృతిని గ్యారంటీ చేసేట్లయితే కంట్రోలుకు కార్మికులు ప్రతికూలురుగారు. ఈదృష్టి తోనే ఆర్థిక శాస్త్రజ్ఞులు ఆచార్య రంగా, అగర్వాలా గారలు యీనాడు కంట్రోలు తగదని హెచ్చరిస్తు న్నారని తలంచెదము. కనీస జీవనభృతిని గ్యారంటీ చేయక ఉన్నపాటంగా నేత బట్టల ధర కంట్రోలు చేయబూనటం గొర్రెంపై తోడేలు పెత్తనము. 'ఇండి యాపై బ్రిటన్ ధర్మకర్తృత్వము'లతోనే పోల్చవగును.

కాబట్టి నూలు సప్లయి, కనీసవేతనముల గ్యారం టీలతో కూడిన ధరల కంట్రోలు రావాలి. రెండునూ అవిభాజ్యమైనవి. అట్లుగాక రెంటిని వేరుగాజూస్తే అయ్యే పెద్దపనిగాదు. ధాన్యంధరల విషయంలో రైతుల అనుభవమే చేనేత కార్మికులు అనుభవింప టనా? దానినుండి గుణపాఠం నేర్చుకోడగదా?

ఆటంబాంబు - ప్రళయానికి మూలం

2

ఆటంబాంబు దెబ్బకు తాళలేక 'మహాత్మా: శరణు' అంటున్నది లోకం.

'ఇక యుద్ధమేవుండరాదు. జాతులమధ్య రాగల తగాదాలను పరిష్కరించేటందుకు శాశ్వతంగాయుద్ధా నికి భిన్నమైనమార్గాన్ని అనుసరించ వలసిందే. యుద్ధమేకూడదిక. ఆటంబాంబు వెల్వరిడటం ప్రజల పరిపాలనా విధానంలో మహత్తర విప్లవసూచకం' నర్ విలియం బెవిరిడ్జ్ (సోషలిస్టు ధోరణిగల ప్రముఖ ఆంగ్ల లిబరల్ పక్ష నాయకుడు) లేబర్ రాజ్యంలోకూడా ఈయన ప్రణాళికలకు, ఆలోచన లకు గొప్పస్థానంకద్దు.

'విశ్వరూపం' లోమంచి గతవారం ప్రవచనంద మైన పరమాణు కథావిశేషపు పశేషభాగం దిగువను గలదు.

19 వ శతాబ్దం చివరవరకూ, పరమాణువు సకల ద్రవ్యానికి మూలకణమనీ. అవిచ్ఛేద్యమనీ భావిస్తూ వుండేవారు. పరమాణువులు పేర్చబడిన పద్ధతిలో మార్పులు కలగడంవల్ల ద్రవ్యంలోని మార్పులన్నీ కలుగుతున్నాయని ఊహించారు. భిన్నభిన్న పరమా ణువులు నిజంగా భిన్నంకావనీ. వాటన్నింటికీ హై డ్రోజని పరమాణువే మూలమనీ కొందరు శాస్త్ర జ్ఞులు ఊహించారు. కాని ఈ ఊహకు సరియైన ఆధారం అప్పట్లో కనబడలేదు. 19 వ శతాబ్దం అఖరు కావచ్చేసరికి. వివిధ దేశాలలో అనేకమంది శాస్త్ర జ్ఞుల పరిశోధనలవల్ల (ముఖ్యంగా ఆంగ్లేయుడైన నర్. జె. జె. థాంసనుగారి కృషివల్ల) పరమాణువు అవిచ్ఛేద్యమనే పూర్వాభిప్రాయం వాస్తవంకాదని నిశ్చయమైంది. విద్యుత్తుఅనే విచిత్రశక్తి మనకు స్వాధీనం కావడంతోనే దానిని పరమాణువుమీద కూడా ప్రయోగించారు. అదివరదాకా, అవిచ్ఛేద్యంగా కనపడిన పరమాణువులోంచి. చిన్నచిన్నకణ కలు ఊడి బయటపడ్డాయి. 1895 సంవత్సరంలో, నర్. జె. జె. థాంసనుగారు ఈ అణువులు, ఏ పరమాణువు లోంచి ఊడి బయటపడిన వైనప్పటికీ అన్నీ ఒక్కటేమాదిరిగా వుండడం కనుగొన్నారు. వాటి బరువూ, లక్షణాలూ, అన్నీ ఒకటే. అన్నీ ఋణ విద్యుదావేశం కలిగివుంటాయి. ఈ ఆవేశపరిమితి అన్నింటికీ ఒకటే; ఏకాంకావేశం. పరమాణువు లన్నింటిలోనూ సామాన్యమైన ఈఋణకణాలకు 'ఎల క్ట్రాను' అని నామకరణంచేశారు. వీటి బరువూ, మిగి లిన గుణాలూ విపులుగా లెక్కకట్టారు. అదివరకు పరిచితమైన అతి సూక్ష్మకణం హైడ్రోజని పరమా ణువు. కొత్తగా దొరికిన ఎలెక్ట్రాను, హైడ్రోజని పర మాణువులో సుమారుగా రెండువేలో వంతు. 1850 ఎలెక్ట్రానులు కలిస్తేనేగాని ఒక్క హైడ్రోజని పరమా ణువు బరువుకు సరిపోవు. ఈ ఎలెక్ట్రాను లనేవాటి బరువుసందర్భంలో ఆశ్చర్యకరమైన విషయం ఒకటి బయల్పడింది. అంతకుపూర్వమే థాంసనుగారు, ఏ వస్తువైనా. విద్యుదావేశయుతమయితే, దానిబరువు స్వల్పప్రమాణంగా ఎక్కువైనట్లు ప్రవర్తిస్తుందని కనుగొన్నారు. దీనినిబట్టి విద్యుదావేశమనేదానికే కొంత బరువున్నట్టుగాతోస్తుంది. ఎలెక్ట్రానేది, ఏకాంకవిద్యుదావేశం కలిగి ఉండడం నిశ్చయమైన తరువాత, దానిభారమని మనం నిర్ణయించినదాంట్లో ఎంతభాగం విద్యుదావేశజనితమై ఉంటుందని ఆలో చించారు. ప్రత్యేకంగా ఎలెక్ట్రానుయొక్కభారం, ఆవేశమూ కూడా తెలిస్తేనేగాని ఈసమస్య పరి ష్కారంకాలేదు. ఇవి లెక్కగట్టిన తరువాత బయ ల్పడిన ఆశ్చర్యకరమైన విషయమేమిటంటే, ఎలె క్ట్రాను అనేదానిబరువు యావత్తుకూడా విద్యుదావేశం మూలంగానే అని. ఎలెక్ట్రానులో విద్యుత్తుమినహాగా మరేమీలేదు. మామూలుగా మనం ద్రవ్యమని భావించే దేమీలేదు. ద్రవ్యమనేది నిజంగా ఎలెక్ట్రాను మయమే అయినట్లయితే, బరువుగా,మస్తుగా, ఉందో లేదో అని సంశయించడానికి ఏ మాత్రమూ వీలులే కుండా, చేతితో ముట్టుకొనో, కాలికోదన్నో తప్పితే త్రాసులోపెట్టి తూచో, ఇదుగో ఉంది అని నిరూ పించడానికి వీలయినదను కొన్నద్రవ్యం, ఒక్కసా రిగా విద్యుద్రూపంతో అంతర్హితమయి పోతుంది. భౌతికంగా. ప్రత్యక్షంగా, మన ఎదుట తాండవించే ద్రవ్యరూపం. ఆనవాలులేకుండా మారిపోతుంది. కాని పరమాణువులో ఎలెక్ట్రాను ఒక భాగమయితే కావ చ్చును: పరమాణువంతా ఎలెక్ట్రానుమయమే అని చెప్పనక్కరలేదుగా: పరమాణువంతా ఎలెక్ట్రానుమ యమే అయితే, ఎలెక్ట్రానులవలె ఆదికూడా ఋణ విద్యుదాత్మకంగానే ఉండాలి.

కాని సామాన్యస్థితిలో ఏ పరమాణువూ అసలు విద్యుదాత్మకంగానేవుండదు. ఇదీగాక,, సామ్యవిద్యు దావేశాలు పూర్తిగా విరోధకములన్నవిషయం నిశ్చ యం. పరమాణువు ఎలక్ట్రానుకూటమే అయివుంటే తక్షణమే పగిలి ముక్కలవుతుందిగాని నిలకడగా ఉండదు. పరమాణువుల లక్షణాలలో ముఖ్యమైనది దాని సుస్థిరత్వమే, సుస్థిరంగా ఉండడంమూలంగానే చాలాకాలం అవిచ్ఛేద్యమన్న భ్రమ కలుగజేసింది. చివరకు దానిని విడగొట్టగలిగామన్నప్పటికీ చిన్న చిన్నపెచ్చులు ఊడగొట్టగలిగాం కాని; దానిని పూర్తిగా విచ్ఛిన్నంచేయడం మనవల్లకాలేదు. ఇందు చేత పరమాణువులో ఋణవిద్యుదాత్మకమైన ఎల క్ట్రానులుగాక. ధన విద్యుదాత్మకమైనభాగం ప్రధాన భాగం ఉండితీరాలని నిశ్చయమవుతోంది. ఈ ధన ఋణావేశయుతములైన భిన్న విద్యుత్పదయువాలు కలిసిఉండడంచేతనే పరమాణువు ఉనికి కావ దానికి సుస్థిరమైతుండటానికి కారణమైంది. ఎలెక్ట్రాను పోగా మిగిలిన పరమాణుశేషం ధన విద్యుదాత్మ కమై ఉండడం కొద్దికాలములోనే బయల్పడింది. ఈ ధనకణాలు ఎలెక్ట్రానులకువలె. ఒకే మాదిరిగా ఉండవు. నిజంగా ఎలెక్ట్రానుల నష్టం కావడంచేత ధన విద్యుదాత్మకమైన పరమాణువులేగాని మరేమి గావు. ఇందుచేత పరమాణుధారాలలో ముఖ్యమైన భారాలూ, వాటిలోఉన్న వివిధభేదాలూ, పేటిక్లోనూ పొడగట్టుతాయి. పరమాణువుయొక్క భారమంతా ఈ ధన కణంలోనే అంతర్వ్యాప్తమై వుంటుంది. హైడ్రోజని పరమాణుభారాం 1; అందుచేత దాని లోని ధనకణము బరువు ఒకటిగానితెలుస్తుంది. ధన కణాన్ని ప్రోటాను అంటారు. ప్రోటానులు, ఎలె క్ట్రానులూను. పరమాణువులోని అంగాలు. అవిచ్ఛే ద్యమని భావించిన పరమాణువు, అవయవ సహిత మైన కణమన్న రహస్యం బయల్పడింది.

జమీన్ రైతు చందా:

సంవత్సరానికి	5—0—0
అర్ధ సంవత్సరానికి	2—12—0
విడి ప్రతి	0—1—6

కుష్ఠు

బొల్లి, సెగ, సవాయి, మొదలైన సకల మేహములకు

గ్యారంటీ చికిత్స

10 రోజులలో వ్యాధిబాధలు, మూగ్గురాత్రములు ఉచితము

రెడ్డి అండుకో (రిజిష్టర్డు)

గోపాలపురము .... తణుకు

పాత్రుడుగారి బాలసంజీవిని (Regd.)

పిల్లల లివర్ & స్ప్లీన్ వ్యాధులను నివారించును

డాక్టర్ పిళ్లా పాపయ్యా పాత్రుడు అండ్ బ్రదర్,

11, లక్ష్మీనారాయణ వీధి, మైలాపూరు, మదరాసు.

ఉంభకోణము బ్రాంచి: 7, సారంగపాణికోవిల్, తూర్పువీధి. | తిరుచినాపల్లి బ్రాంచి: 15, పుత్తూరు వీధి, తెప్పకుళం, P. O.

అన్ని మందుల షాపులలోను దొరకును.

వివాహాల్లో ముఖ్యావసరము

పసుపు ఉంగరాలు

ఆ కొరతను తీర్చ

దివాకర స్టోర్స్

వారు సంతృప్తికరంగా తీరుస్తారు.

మీ నూతన కట్టడములకు

*

నాణ్యమునకు మన్నికకును ప్రసిద్ధిచెందిన మైసూరు టేకుకొయ్యను వాడండి.
ఇంకను అనేకరకాల మైసూరు, సైజాము కొయ్య మావద్దన దొరుకును.

అక్కన వెంకయ్య అండ్ సన్సు
తిప్పరాజువారి సత్రంప్రక్కన
ట్రంకురోడ్డు, నెల్లూరు.

నాణ్యమునకు —
నవ నాగరికతకు —
నమ్మకానికి - వస్త్రాలయం
: భారతీ మార్టు :
ఎస్ప్లనేడ్ ట్రంకురోడ్డు
మదరాస్ : : నెల్లూరు

రంగు పుష్టికరము
ఆనందసుధ
సమస్త వ్యాధిహరము
●
డాక్టర్
శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రి అండ్ సన్సు,
రాజమండ్రి. .... (M.S.M.Ry.)

దార్ఢ్యము, శక్తి, ఉత్సాహములకు
అంతకనిగ్రహ మాత్రలు
సాటిలేని టానిక్ 32 మాత్రల సీసా రు. 1-4-0
అంతకనిగ్రహ ఫార్మసీ, 26, బ్రాడ్వే—మద్రాసు.
ఏజంట్లు: రవి ఫార్మసీ, ట్రంకురోడ్డు, నెల్లూరు,

ఈశ్వర్సు
రత్నపురుష లేహ్యం
బలము యౌవనముకు
(అన్నిషాపులలోను)

పక్షవాతమునకు-

PARALYSIS CURE (Regd)
మా మందు అమోఘంగా పనిచేస్తుంది. అవ్యాధి బాధనుండి మిమ్ముల విముక్తులజేస్తుంది. దిగులు పడవనరంలేదు. వారం మందు రు 7—0—0.
డాక్టరు బొమ్మా కేశవులు
(పక్షవాత స్పెషలిస్టు) సంతపేట - నెల్లూరు

దుర్గా లకోటా ప్రశ్నలు

స్ప్రశ్నలు వ్రాసి కవరులోయుంచి సీల్లువేసి పంపిన చేపిమహిమచే ఫలితములు వ్రాసి మీ సీల్లువిప్పకనే పంపుటకు రు. 2—0—0.
సంవత్సరఫలితం నెలలవారికి రు. 3—0—0.
—పెస్మరిస్టు
మల్లావ్రగడ రామారావు, తెనాలి.

ఇనుపపెట్టె కావలెను

వివరములు యీక్రింది చిరునామాకు తెలుపండి.
C 2. C/o జమీన్‌రైతు, నెల్లూరు.

పెండ్లి కట్నములు రు 45 లు

చింతలపాలెం గొర్దిపాటి పుల్లయ్యనాయుడుగారు తన కుమారుడు కొండపనాయుడుగారికి మునుసూరు గుర్నాథు రమణమ్మనుయిచ్చి 10 తేదిన మునుసూరులో జరిపిన వివాహసమయమున జమీన్‌రైతుకు రు 25 లు.

బుచ్చిరెడ్డిపాలెం మిట్టకొల్ల చినపెంచలయ్యగారు తన కొమారుడు సుబ్బరాయునికి గుత్తికొండ వెంకట సీతమ్మను, మేనల్లుడు నందం వీరాస్వామికి తన కుమార్తె రామమ్మను యిచ్చి 12 తేది తనయింట జరిపిన వివాహసమయమున రు 10/- లు.

నెల్లూరు ఇంగువ ఆంజనేయులుగారు 17 తేది తన జ్యేష్ఠపుత్రుడు శ్రీనివాసుని ఉపనయన సందర్భమున రు 5 లు.

నెల్లూరు యం. వేణుగోపాలునాయుడు తన సోదరుడు రాజగోపాలుగారికి కోటపల్లి పద్మావతమ్మనిచ్చి 17, తేది నెల్లూరులో జరిపిన వివాహసమయమున రు 5 లు. కట్నములిచ్చిరి.

పైవారి దొదార్యమునకు మా కృతజ్ఞత, వధూవరులందరకు ఆశీర్వాదములు. —పత్రికాధిపతి.

జమీన్ రైతు

24—8—45 :: శుక్రవారం

లేబర్ పార్టీ రాజనీతి

లేబర్ ప్రభుత్వరాజ్యం విదేశాంగనీతిని బ్రిటిష్ లేబర్‌పార్టీ గాంధి (హెరాల్డు లాస్కి) రూపిరంగా వివరించాడు.

స్పెయిన్: ఇప్పటి ప్రభుత్వంపై ఆర్థికంగా ఒత్తిడితెచ్చి, ప్రజాపక్షముల కలయిక గల్గిన ప్రభుత్వస్థాపనకు తోడ్పడెదము.

ఫ్రాన్సు: సంపూర్ణ స్నేహ వాత్సల్యము లను దానికి చేకూర్చెదము. దేశం వేరైనా మా కార్యక్రమమంతటిలోనూ దానినిభాగస్వామినిగా జేసికొందుము.

రష్యా: రాజకీయ, ఆర్థిక రంగములందు విధానముల సమైక్య భావాన్ని స్థిరపరచుటకు ఒక ప్రత్యేకరాయబారం మాస్కోవెళ్లనున్నది. ఐతే కార్మికపక్షములందు ప్రత్యేక రహస్య శాఖలు వుండరాదు.

అమెరికా: ఆదేశంతో బ్రిటన్ మైత్రిగల్గి వుండగలదనే మా ఆశయం. బ్రిటిష్ సోషలిస్టుపరిపాలనపట్ల ఆదేశపు బడావ్యాపారుల వైఖరిపై సర్వం ఆధారపడివుంటుంది.

దూరప్రాచ్యం: ఇక్కడ ఏ ఒక్క పెద్ద రాజ్యానికీ ఆర్థికంగా, భౌగోళికంగా (యుద్ధ దృష్టిలో) కీలకస్థానాలు వశం కారాదు. సంపూర్ణ స్వపరిపాలనకు చైనీయులు సర్వత్రా అర్హులే. అట్లని చైనాదక్షిణపక్షమందలి కొందరి రాజకీయతంత్రజ్ఞుల నియంతృత్వంగా అది వుండరాదు.

లాస్కీకి ఇండియామాట అదిఅర్థనారీశ్వరునికే అప్పగించితివా? (పెథిక్ లారెన్సు, లార్డు వెన్సు అనపేరు, పెంటిపిల్సి తన పూర్తిపేరుగా వ్రాసుకుంటారు ఇండియామంత్రి). ఇండియా విదేశం ఎవరిదేశం: బ్రిటిష్ సామ్రాజ్యానికి బానిసను గనక విదేశంకాదు; అందుచేత విదేశాంగనీతి దానికి వర్తించదు. మనం ఆంగ్లమువాండ్లం కాదు గనక, కనీసం 'తెల్ల' తోలైనా లేదుగనక ఆంగ్లేయులకు స్వదేశంలో లెక్కకురాము. అధినివేశం కాదుగనక ఇండియాను కెనడా, ఆస్ట్రేలియాలతో సరిసమానంగా చూచేది అసంభవం.

దేశం పెద్దదీ, వ్యాపారంలో మూడవదీ, రాజకీయంలో అగ్రపంక్తిస్థితికి సమానమైన హోదిక కలదీ గనక వలసరాజ్యాలను వృద్ధిచేసే ఏవిధానంలోకీ ఇండియారాదు.

ఈ విధంగా ఇప్పటికి తేలిన ఇండియానీతి: కేవలం వలసరాజ్యంకాదు. అధినివేశంకాదు. విదేశంకాదు. బ్రిటిష్‌వారికి స్వదేశంకాదు. మనమే మనదేశంలో పరాయివారమైన పరాధీనస్థితి మిగిలింది.

లేబర్‌పార్టీ హయాంలోనైనా, దేశోద్ధారకులం, లోకారాధ్యులం అని ప్రకటించేవారి రాజ్యంలోనైనా పరిపాలకులు స్వేచ్ఛగా భారత జాత విముక్తికి తోడ్పడరా? 'సోషలిస్టు అపీలు'లో మార్గరెట్ కోల్సన్ను బ్రిటిష్ సోషలిస్టుంకిచ్చిన హితవు పెడచెవిని బడినదను కొనవలసినదేనా? 'బ్రిటన్‌లో సోషలిస్టులమైన మనం భారత స్వరాజ్య సమరంలో పాల్గొని, బ్రిటిష్ కైస్తలోమ్రగ్గే సాటి భారత సోషలిస్టు సోదరులను రక్షించుకో వల్లా'లని ఆ మహిళామణి గావించిన సంబోధనకు సమాధానమేది?

అస్త్రి.వీమూరు, కులశేఖరపట్నం కేసుల తీర్పులు మూస్నింది. దేశంలోఆందోళనకు లేబర్ పార్టీ కొంత ఉపశమనం చేసినమాట వాస్తవమే. మిగతా రాజకీయపుకేసుల తీరికీలా ఈవిధంగానే రద్దయితే దేశం మరింత చల్లబడుతుంది. కాని ఇంకా రాజకీయనిర్బంధితులను అందరినీ చెరవిడిపించని కారణమేమి? విడిపించినవారిని మళ్లీ లోపలికే నెట్టవలసిన అవసరం వుంటుందనే దురూహ లేదుగదా? లేనపుడు రాజకీయవాదులందరికి స్వేచ్ఛనిచ్చి, ఎన్నికలు నడిపించే యత్నం చేయరాదా?

బెంగాల్‌లో బయుదుసుపు దొరలను అన్యాయపట్లగా వేయకపోతే వర్ధిపేరిగిన పరిస్థితి ఏజటికి భిన్నమైన ప్రజాపక్షులకు మంత్రివర్గనిర్మాణానికి తావీయరాదా? జీవకాసమేమి పెధిక్‌లారెన్సు లీగ్ మొండికబండిని అడ్డంపెట్టుకుని చర్చిల్ మిరా అడుగుజాడలలోనే మీ బృందంకూడా నడువవలెనిందా?

భారతసమస్యను ఎలాగో పరిష్కరించడానికి యుద్ధం అనే ఆటంకం పాకు తొలగిపోయింది. ఇక శాశ్వత పరిష్కారమార్గమే చర్చనీయాంశం. యుద్ధం ముగియకముందు ఇటీవల ఒకనాడు ఈ సూచననే క్రిప్సుదొర చేసెనని ఒక లండన్ ఏజెన్సీ తెలియజేయునా, మొదట మిన్నకుండి వీరపసే వినలేదామాటను అని క్రిప్సుచేసిన ప్రకటన సువిదితమే. నేడు యుద్ధం ఐపోయింది గనక క్రిప్సు అన్నమాట, అనలేదిమాట రెండూ ఒకటే పని. ఇక శాశ్వతపరిష్కారమే కర్తవ్యం.

ఈలోగా కాంగ్రెస్‌వాదుల కర్తవ్యమేమి? యుద్ధసమస్యపై కాంగ్రెస్ మంత్రివర్గాలు పదవులు వివరమించుకున్న తరువాత, సర్కారుకు దేశానికి పెద్ద అగాధమేర్పడింది. ఇది కాంతి సమయం. దేశనాయకులు మనకిపుడు ప్రబోధించగల కర్తవ్యమేమి? రాజీనామాలకుకారణమైన సమస్య లేదు గనక మళ్లీ లోపలికి వెళదాం పదమంటారు ఇటు కొందరు అటు రాజాజీ.

1939 సెప్టెంబర్ అనంతరం ఉదయించిన కఠినసమస్య యుద్ధసమస్య. ఆ సమస్య తిరిగి యుండకపోతే, అప్పుడే అక్కడ మనంవిరమించేసుకుని శాశ్వతంగా బ్రాకెట్లలోపలనే పల్లాపమారు తూ కూర్చుండెదివారమేనా? అదేనా కాంగ్రెస్ రాజనీతి? కాదు, కావేకాదు.

ప్రస్తుతం కాంగ్రెస్ - సర్కారు యుద్ధవిరామ సమయం! ఈసమయంలో తిరిగి అధికారస్వీకారం జేసినందువల్ల కాంగ్రెస్‌సంస్థకు పలుకుబడి, బలము, పుష్టి ఇనుమిక్కుటంగా చేకూరగలవనే విశ్వాసంపుంటే లోపలికి తప్పకవెళ్లండి. ఎవరూ వద్దనరు. తాత్కాలికంగా కలెక్టర్లమీద, పోలీసు సూపర్నెంట్లమీద పెత్తనం లభించే మోహం గలవారు బుద్ధులు కాంగ్రెస్ గోత్రీకులలో ఎవరికీ లేవనే మా విశ్వాసం.

అట్టితరి ఆలోచనీయాంశం: మంత్రివర్గపు రాజీనామాకు మూలకారణం ఎగిరి పోయింది గనక, రెక్కలుగట్టుకొని వాలుదాం మళ్ళీ అక్కడ అని సెయింట్ జార్జికోటలో సనిగాడు. మన మాతృసంస్థను బలపరచేదానికి పదవీ స్వీకారం సహకారమార్గమా? అని దీర్ఘంగా, తీవ్రంగా ఆలోచించవలసిన సంగతే. ఆలోచన ఎంతసేపటికైనా ఆ కోరకటిని బట్టిస్తే దాగుంటుంది. నెల్లూరు మెచ్చగలదు. గౌరవప్రదం, కీర్తికరం.

లోకాభిరామాయణం

'ఉత్పత్తియుద్ధమైనతర్వాత పారిశ్రామికోద్యమంలో ప్రభుత్వం జోక్యం కలిగించుకోరాదనే సిద్ధాంతం కేవలం వ్యక్తిస్వేచ్ఛ అనే సిద్ధాంతం. ఈ రెండూ పోయి నియమబద్ధమైన ప్రభుత్వవిధానాన్ని అనుసరించే ప్రజాజీవనమార్గం ఆదరణయోగ్యంకానున్నది.

యుద్ధం ఐపోయింది కూడాను. కాని ఐపోకముందే ప్రజల జీవనసరళిని ప్రభుత్వం అనేకవిధాల తీర్చిదిద్దుతున్నది. ఇట్టిదర్యకు ఉదాహరణ శతసహస్రం గలవు. ఒకమారిటు మాతో అమెరికాకు వస్తారా?

మనకువలెనే అమెరికాన్లకూ వ్యవసాయం ముఖ్యమైన పరిశ్రమ. మనకు ఇతర ముఖ్య పరిశ్రమలలో అభివృద్ధిలేదు. కొన్ని పరిశ్రమలు అసలే లేవు. అమెరికాలో అవి అన్నీ అమితంగా వ్యాప్తిచెందినప్పటికీ వ్యవసాయక్షేత్రపరిశ్రమ నేటికీ అక్కడ ప్రముఖ స్థానంగల్గివున్నది. కారణం?

'అమెరికాలో పారిశ్రామిక కార్మికశోభించబోనే అక్కడి కర్షకావళి సైతం వైజ్ఞానిక దృక్పథంగల్గివున్నది. ఈ యుద్ధంలో వారు బహుమోటుపటాపుంచి సైంటిఫిక్ పద్ధతులను అనేకం నేర్చి, వాటిని అమలు జరిపినారు. వ్యవసాయశాస్త్రం అనగా బదునిక విజ్ఞాన పరిణామ సహితమైన క్షేత్ర శాస్త్రం గత యుద్ధం తర్వాతికాలంనుండి గొప్ప అభివృద్ధిని పొందింది. మనతరమైన పంటల పండించేమార్గాలు క్షేత్రాన్ని కాపాడే మంచిపద్ధతులు, భూమిని మరింత సారవంతంజేయగల ఎరువులు, పుష్టిగల పశుగణం, వీటలను, పురుగులను నాశనంచేసే పద్ధతులు, అనుపైనటిని యంత్ర సహాయంచేత పనిసాగించడం ఇవన్నీ కలిసి ఎకరాకు ఒక మనిషి అదివరకుచేసే పనికన్న ఎక్కువపని జరగడానికి అవకాశం కల్పించినవి.'

ఇంకావినండి. 'ఉత్పత్తిని పెంపు చేయడంలో వ్యవసాయం, పరిశ్రమ రెండూ ఒకటే మా దృష్టిలో, శీఘ్రతర గమనంగల విమానాలను కల్పన జేసేందుకైనా, ఇతోధికంగా క్షీరదానం చేసే గోమాతల పెంపుదలకైనా పరిశోధనే మూల్నయల్పానికు మూలాధారం.'

ఈ పరిశోధన చేసేదెవరు! 'పారిశ్రామిక పరిశోధనాలయాలు వున్నట్లే, రైతాంగానికి పరిశోధన కేంద్రాలున్నవి. కేంద్రప్రభుత్వ వ్యవసాయశాఖ, రాష్ట్రవ్యవసాయపరిశోధన నిలయములు రైతాంగానికి ఈవిషయంలో మహోపకారంచేసే సంస్థలు.'

అంతేనా? ఇదుమూడంత. 'కొన్ని వ్యవసాయిక వస్తువుల మూలంగా పెన్సిలిన్ (అభినవ సంజీవని(?)) ఎక్కువగా తయారుచేసే ప్రయత్నం కూడా జరుగుతున్నది.

ఈ సంగతులన్నీ మాకు తెలియజెప్పినవారు అమెరికా వ్యవసాయశాఖపరిపాలకులు. తమ 1944 సంవత్సరపు నివేదికను U. S. O. W. I. ద్వారా వెల్లడిచేసినారు. ఉపోద్ఘాతకర్త: శ్రీసి రాజగోపాలాచారి. - 'సమాధానమార్గం: ఎందుకు? ఏవిధంగా?'

విద్యుచ్ఛక్తి మనకు మహోపకారిణే కాకప్రపంచంలో శక్తివినియోగంలో విప్లవకారిణి. అమెరికాలో రైతాంగానికి ఈశక్తిని సర్కారే సప్లయి జేస్తున్నది. అమెరికా గ్రామసీమల విద్యుచ్ఛక్తి వినియోగ పరిపాలకసంస్థద్వారా యుద్ధానంతరం అనగా ఇకమీద చెన్నై అనే సర్కారువారు చేయదలచిన పనులు:

1. అమెరికాలోని గ్రామీణులందరికి విద్యుచ్ఛక్తి వినియోగించే వీలును కల్పించడం. 2. వ్యవసాయక్షేత్రంపై కావలసినంత విద్యుచ్ఛక్తిని వినియోగించే అవకాశాన్ని కల్గించడం. 3. ప్రజోపయోగ సంస్థలన్నింటా విద్యుచ్ఛక్తివాడుక. 4. స్థానిక కుటీర పరిశ్రమలను ప్రోత్సహించేందుకు విద్యుచ్ఛక్తి వినియోగం.

నాల్గవ అంశాన్ని గమనిస్తారా పాఠక మహాశయులు? మన దేశభాషలో దాచవే అగర్వాలీయమని.

(కొరవ 5 వ పేజీలో)

రైతాంగం

కిసాన్ కాంగ్రెస్ గ్రామ స్వరాజ్య స్థాపనకే

—ఆచార్య రంగా.

"గ్రామ స్వరాజ్యముకు రైతు కాంగ్రెస్ బునాదులువేయాలి. గ్రామీణ నాగరికతను పోషించుకుంటూ, నవనాగరికతలో మనగ్రామీణ జీవితవరకే అవసరమగు సుందిమాత్రమే మనం స్వీకరించవలెనుగాని, గ్రామీణ రైతాంగ నాగరికతను కూకటివ్రేళ్లతో పెకలించివేసే పారిశ్రామిక నాగరికతా వ్యామోహం మనదేశానికితగదు. ఇదే గాంధీజీ ఆదర్శం. ఆ ఆదర్శము రైతుకూలీ ప్రజారాజ్య స్థాపనద్వారానే నందుకోగలము. రైతుల లక్ష్యమునూ ఆదేకాబట్టి రైతు-కాంగ్రెసులమధ్యహెచ్చుతగ్గులేవు. ఉండబోవు అను విశ్వాసంతో రైతు వర్కర్లు జాతీయ నిర్మాణ కార్యక్రమంలో నిమగ్నులుకావాలి" అంటూ ఆచార్య రంగాగారు 7 తేది బకానగరం (తెనాలి) రైతు కాంగ్రెస్ కార్యాలయ ప్రారంభోత్సవం జరిపారు.

సభకు 4 వేలమంది రైతులొచ్చారు. ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు శ్రీ కల్లూరు చంద్రమౌళిగారు సభకు అధ్యక్షత వహించారు. మహమ్మద్ ఇస్మాయిల్‌గారు జాతీయ పతాకోత్సవం జరిపారు. వేదికపై మాజీ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి అమృతలూరు యోధ శ్రీ వెలువోలు శీతారామయ్య, జిల్లా కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు శ్రీ నన్నపనేని వెంకట్రావ్, జిల్లా రైతుకాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఎంటె జగన్మోహనరావ్ గారలాసీనులయ్యారు. జాతీయ వేషధారిగం వారి సేవ ముచ్చటగావుంది.

ఆదే సాయంత్రం తెనాలి తులసీరాం చౌకులో శ్రీ రంగాగారు జాతీయ పతాక నెగురవేశారు.

సవరణ: 10 తేది జమీన్‌రైతు — ఆంధ్రరైతాంగ విద్యాలయం జమ ఖర్చులక్రింద నిబంధ్రోలు వసూళ్లు రు 131 లు అని వచ్చది. అది పొరపాటు అవూరులో వసూళ్లు 1316 రూ.

గుంటూరుజిల్లా కిసాన్‌కాంగ్రెసుఖర్చులు.

యాభైవేలమంది రైతులను సమీకరించిన గుంటూరుజిల్లా రైతుకాంగ్రెస్ గోవాడ మహాసభ ఖర్చులతోగూడకలిపి గుంటూరుజిల్లా రైతు కాంగ్రెస్ 1944-45లో మొత్తం 1234-7-3 లు వ్యయపరచింది. ఈ సంవత్సరంలోనే జమలు వ్యక్తుల విరాళాలు, హుండీలు, గ్రామ చందాలవల్ల మొత్తం రు 776 లు.

దీనితోపోలిస్తే తెనాలిలో 20 వేల మందినిగూడ సమీకరించవలెనని కమ్యూనిస్టు జోషీ భాగోతానికి ఖర్చయిన దాదాపు పదివేల రూపాయలు "ఊరిరిలో వేసిన పన్నీరు" అనటానికి ఆక్షేపణవుందా?

జైలు రిపోర్టు

కమ్యూనిస్టుల జాతీయ వ్యతిరేక చర్యలవిచారించ తంజావూర్ జైలులో, ఫసా సుబ్బారావు. డా. కె. బి. మీనన్ (భారత సివిల్‌లిబర్టీస్ యూనియన్ కార్యదర్శి) సుబ్బరామన్ (ఎం. ఎల్. ఎ.) వి. అనంతాచార్యులు (ఎం. ఎల్. ఎ.) దాలిరెడ్డిగారలను, అజైలులో కి మ్యూనిస్టులందరు గొల్లపూడి శీతారామశాస్త్రిగారి గదిలో సమావేశమై ఏకసంఘంగా నియమించారు. ఆవుపసంఘం "జైలురిపోర్టు" అందరు కమ్యూనిస్టులచే ఏకగ్రీవముగా ఆమోదించబడింది.

ఆ రిపోర్టును పుస్తకంగా పబ్లిషర్ దాలిరెడ్డిగారు అచ్చువేయుస్తున్నారు. కావలసినవారు వారికి (కి.ధు) వ్రాయవలెను.

సభలు: సమావేశాలు

ఆంధ్రరాష్ట్ర రైతు కాంగ్రెస్

కార్యవర్గ సమావేశం 26 తేది సాయంత్రం తెనాలిలో జిల్లారైతు కాంగ్రెస్ ఆఫీసులో జరుగును రాష్ట్ర మహాసభ స్థల, కాల నిర్ణయము: త్వరలో ఎన్నిక కార్యక్రమం తదితర ముఖ్యవిషయములపై విచారణ చేయబడును.

కృష్ణాజిల్లా విద్యార్థి కాంగ్రెస్ మహాసభ.

అఖిలభారత విద్యార్థి కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీ రవీంద్రవర్మగారి అధ్యక్షతన ద్వితీయ వార్షిక మహాసభ 25,26 తేదులందు బెజవాడలో జరుగును.

విద్యార్థులు:

విద్యార్థి ఉద్యమంలో నూతన సాంప్రదాయం

—III—

విద్యార్థి ఉద్యమంలో ఏలూరు ఒక నూత్న సాంప్రదాయాన్ని ప్రారంభించింది ఉపాధ్యాయులు కేవలం అధికారులుగారని, వారు విద్యార్థుల రాజకీయ చైతన్య వ్యాప్తికి విరోధకులుగారని ఆది తెల్పుతోంది. నూత్నమార్గం త్రొక్కిన ఆజిల్లా యువజన కాంగ్రెస్ వారిని ప్రశంసిస్తాం.

వారు ఏలూరు మ్యునిసిపల్ కాలేజీవిద్యార్థులు, అధ్యాపకులకు కలసి విందుచేశారు. ఆవిందు సందర్భంగా శ్రీ టాపీసీ, డా. మూల్పూరు రంగయ్యగారలు "విద్యార్థులు కాంగ్రెసుననుసరించే విద్యార్థి కాంగ్రెస్‌నే బలపరచుకుంటూ, దేశభక్తులుగావాలని, కమ్యూనిస్టులమార్గం త్రొక్కవలదని" హెచ్చరించారు.

ఏలూరులో విద్యార్థికాంగ్రెస్ దుర్భేద్యమైన కంచుకోటను నిర్మించుకొంటున్నది.

నెల్లూరుజిల్లాలో సూళ్లూపేట, గూడూరు, వెంకటగిరి, కందుకూరు, కనిగిరి, కావలి, బుచ్చి అల్లూరులలో విద్యార్థికాంగ్రెస్ శాఖలేర్పడ్డాయి. దేశాయి వర్ధంతిసభలు అన్నిచోట్ల జరుపబడ్డాయి. జిల్లామహాసభ సెప్టెంబర్ ఆఖరులో జరుపుతారట.

నెల్లూరుపట్టణంలో యెక్కడచూచినా విద్యార్థి కాంగ్రెసే. కంట్లో పడితానికిగూడా 'ఫెడరేషన్' కన్పించటంలేదు.

సవరణ.

గతవారం గుంటూరుజిల్లా విద్యార్థికాంగ్రెస్ శీర్షిక క్రింద ఆజిల్లాలో 216 స్కూళ్లు అని అచ్చుపడ్డది పొరపాటు. ఆజిల్లాలో గుంటూరు మినహాయిస్తే యితరత్రా 26 హైస్కూళ్లమాత్రమే వున్నాయి.

చేనేత కంట్రోలు తగదు

చేనేత కార్మికులు.

నాగపూరులో 10 తేదీ ఆచార్య రంగాగారి అధ్యక్షతన అఖిలభారత చేనేత పారిశ్రామికసభ జరిగి సంఘం ఏర్పడ్డది. ఆ మహాసభను గాంధేయ ప్రజాప్రణాళికకర్త ఆచార్య అగర్వాలాగారు ప్రారంభించారు. చేనేత పరిశ్రమదారులకు సరియైన ప్రాతినిధ్యంలేని చేనేత బోర్డువారి 'కంట్రోలు' ఆలోచనను నిరసించి, ఆబోర్డు సమావేశం నాగపూరునుంచి ఢిల్లీకి మరునాడే తరలిపోయేట్లుచేశారు.

"అఖిలభారత చేనేతసంఘం మాండేటరీ దాకీగా దసి, రాష్ట్రసంఘాలకు సలహాలు, సూచనలు మాత్రమే యిస్తూంటుందని" అధ్యక్షులు రంగాగారు అన్నారు.

రానున్న పెతలు.

పేరాల చేనేత పారిశ్రామిక సంఘ యాజమాన్యమున 16 తేదీ యం. వెంకటేశ్వర్లుగారి అధ్యక్షతన చేనేత సభ జరిగింది. సభలో శ్రీ ప్రగడ కోటయ్య, అక్కాల కోటయ్యగారలు నాగపూరు సభా విశేషాల గురించి మాట్లాడారు. పిట్ల కోటయ్య చేర్లోల సుబ్బారావు ధావనారాయణ, జి మునలయ్య, వెంక నరసింహంగారలు రానున్న పెతలు నేతవారి కర్తవ్యాలు గురించి హెచ్చరించారు.

వమరిపెల్లి

శ్రీకాకుళంజిల్లా కాంగ్రెస్ అసెంబ్లీ యాజమాన్యమున 16 తేది, ఉత్సవానంతరం వమరిపెల్లి గ్రామంలో బహిరంగసభ జరిగింది. సభలో లక్ష్మీనారాయణరెడ్డిగారు ఆగష్టు తీర్మానమును ప్రతిపాదించారు. గరిమెళ్ల రమణమూర్తి, శ్రీపాద జగన్నాధరావు, సుబ్బారావుగారలు ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, నిర్మాణకార్యక్రమము గురించి ఉపన్యసించారు.

పెదారికట్ల

ఆగష్టు వీరసంస్మరణసభ పెదారికట్లలో పెరిరెడ్డిగారి అధ్యక్షతన జరిగింది. రైతాంగ విద్యాలయ విద్యార్థి మల్లారెడ్డిగారుపన్యసించారు.

పల్లెటూళ్లు

ముదునూరు

మహాదేవ హయ్యర్ ఎలిమెంటరీ స్కూలు ప్రారంభోత్సవం శ్రీపాలపర్తి వెంకట్రామయ్యగారిచే జరుపబడింది.

గూడూరు

తన్నప లక్ష్మీనారాయణవంతులు, నేత దంపతి గారలవచ్చి గుంటూరు శారదానికేతనముకు అనివర్తి సుబ్బరామరెడ్డి, రామచంద్రా ఎక్స్పోర్టు కంపెనీ, పన్నపరెడ్డి కృష్ణారెడ్డి, దేశెట్టి రామచంద్రరావు, నెంటల్లి సుందరరామిరెడ్డి, పెళ్లకూరు దశరధరామిరెడ్డిగార్లవద్ద తలా 100 రూ. చొప్పునయున్ను. పినగ వెంకటసర్వారెడ్డిగారివద్ద రు 116 లును (మొత్తం 716 రూ.) విరాళములు వసూలుచేశారు.

•

రాజశేకరత్న, విద్యాభూషణ ఇత్యాది బిరుదాంకితులు పండిత సోమలఅప్పారావుగారిచే మార్చిలో ప్రారంభమయిన పురాణకాలక్షేపం 8-8-45 తేదితో పట్టాభిషేక మహోత్సవంతోటి ముగిసింది. పండితులవారికి రు 1116లు. కిరణదాతకి అన్నప్రదానము వగైరాలంతా మహావైభవంగా జరిగినవి. రెడ్డిసంఘం ఉత్సాహంతో పాల్గొన్నారు. ఖర్చులంతా గోగినేని వెంకటసుబ్బయ్యగారిచ్చారు. మధ్యనవచ్చిన పటము లందు పయిపురు ధర్మాత్ములునిగ్రహించారు. అంతా జయప్రదంగా ఆనందంగా జరిగింది. పాపిష్టి గూడూరును పుణ్యభూమిగా మార్చివేశారు సోముల అప్పారాయకవి. —పాఠకుడు.

నాయుడుపేట

గుడ్డలకరువు-కాసు దొంగలజాడ. మూర్ఖుడు వచ్చింది. తాన్లతాన్లగుడ్డ దగ్గరుంచుకొనిగూడా మళ్లీ గుడ్డ యివ్వమంటారు: కోటాదారును సాక్ష్యంపెట్టి ఒక గుడ్డలఅంగడిలయనమీద రిపోర్టుచేయబడింది.

కసనూరు

రాయలసీమ హిందీవిద్యాలయ ప్రారంభోత్సవం 6 తేది కోటిరెడ్డిగారిచే జరుపబడింది. హిందీ ప్రచారోద్యమాన్నిగూర్చి ఉన్నవ రాజగోపాలకృష్ణయ్యగారు మాట్లాడారు.

కోవూరు

నారపరెడ్డి రామిరెడ్డికి నాటుసూర్యాన్ను మీదుగూర విధ్యశిశదహిస్తున్నారు. మాద్యోమతం పున్నకొన్నాకా అని సందేహం. —అనుదయుడు.

ముపేనా తీసుకోండి

13-8-45 తేది నెల్లూరు పెద్ద పోస్టాపీసువద్ద పుత్తరం వ్రాసికునేందుకు నాకు పేనాదిచ్చి మరచి వెళ్లారు. ఆ పేనాను ఒప్పజెప్పేసుకునేవారు నాతో యిద్రం వచ్చును. పెళ్లీకనుగొండి దానివ్వను. —రామాకృష్ణ.

చింతచిలక

శీకనామయ వచ్చినదాన్నంతా వక్రమంగానే వింటున్నావంటారు దీనను లెక్కలుగూడా కర్పితంగానే వున్నాయంటాడు. నల్లయయ సరిగా లేకనే చిక్కువచ్చిందంటాడు.

యుద్ధమైపోయి, అంతటా లేషన పెంచుతుంటే, నల్లయ సరిగాలేకపోవటమేమిటో, ఎనా పై అధికారులు ఆటు కన్నువేయరా? —హితుడు.

కోట మిడిలిస్కూలు

హైస్కూలుస్థాపన కార్యనిర్వహణకమిటీ కోరికపై 16 తేది జిల్లాబోర్డు ప్రెసిడెంటు గోవిందరెడ్డి, డి. ఇ. ఓ. డివిజనల్ ఇన్స్పెక్టరు సదాశివరెడ్డిగార్లు కోటకువచ్చి విచారించి ప్రస్తుతం హైస్కూలుకు తగ్గువలేదు మీరే పూనుకోవాలనిచెప్పి ఉపన్యాసం భోజనానంతరం వెళ్లిపోయిరి.

ఈప్రాంతంలో కోటకు యిరుప్రక్కల 16 మైళ్లలో చుట్టుప్రక్కల ఎక్కడా ఒక మిడిలిస్కూలు లేదు. ఈ కారణాన నాగరికత పెరిగే యీ రోజుల్లో గూడా యీ ప్రాంతంలో ఒక మిడిలిస్కూలన్నా లేకపోవటం శోచనీయము. అందరికీ విద్యాగంధం పూసుకుంటుంటే యీ ప్రాంతంలో అప్రాప్తం లేకపోయింది. ఇప్పటికయినా అందరూ చేతులు కలుపుకోని వెంటనే జరిగి ఏర్పాటుచేసికోవటం మంచిది. —రాధాకృష్ణారెడ్డి.

గునుపాటిపాలెం

రైతాంగవిద్యాలయమునకు శిక్షణపొందివచ్చిన పుల్లారెడ్డి ప్రభృతులు వీరసంస్మరణ, ఆన్నపూర్ణతాసన్మానసభలు జరిపారు.

దాసూరు

యుద్ధము ముగిసినపిమ్మటగూడా ప్రజ యుద్ధమనే అంటారా? అని దాసూరురాజ్యంనుంచి పెంచలరెడ్డి ప్రశ్నిస్తున్నారు కామరేడులను.

లోకాభి రామాయణం

(4-వ పేజీ తరువాయి)

గాంధేయమనీ పేర్కొందును. ఈసంగతులూ మనకు U.S.O.W. కి ద్వారానే తెలిసినవి.

ప్రపంచచరిత్రను సోషలిస్టుదృక్పథంతో ఎంత దాగా చిత్రించారయ్యా! అద్భుతం!—ఇంకో వాక్యాన్ని ఆసియాలో పర్యటించే ప్రపంచమంతా కన్పిస్తుందో చూడదలచుకొంటే నెహ్రూ విరచిత 'ప్రపంచచరిత్రలోని దృశ్యములు' (Glimpses into world History) చదవండి.

రెండవవ్యాఖ్యకారుడు 'పి. యం.' పత్రికా సంపాదకుడు, మొదటివాడు ఒక లక్షాధిపతి. ఎవరో బిటిష్ నాయకుడట. వ్యక్తులంటనివి వారికేదో ఉన్నాయనిపించిన అభిప్రాయాన్ని 'కొంత్రై క్రానికల్' పత్రికద్వారా వెల్లడిజేసి ఏర్పాటుచేయనున్నారు.

కుష్ఠు, బొల్లి

వరైరా మేహవుద్యం, సెగ, సవాయివ్యాధులకు, గ్యారంటీచికిత్స, వ్యాధులకు ఉచితము, బి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో., (రిజిష్టర్డు) గోపాలపురం, తూర్పుగోదావరిజిల్లా.

Helth is welth & How to obtain it?
TRY A TIN OF
HANUMAN RING WORM OINTMENT
BEST FOR
ALL SKIN TROUBLES
హనుమాన్ తామరమందు
చర్మవ్యాధులబాధనుండి అనేకమందినికాపాడినది యెటువంటిమొండితామరలనయినను పాగొట్టమరలరానివ్వదు
MF'D BY H.R.O. DEPOT NELLORE

✲ మూర్తి స్టోర్సు ✲
ట్రంకురోడ్డు : : నెల్లూరు
★
మావద్ద నాగరికమైన అన్ని రకముల బట్టలు, నేతబట్టలు గవర్నమెంటు నిర్ణయించిన ధరలకు దొరకును.

శంకరాగ్రహారంలోని

నివేశన స్థలాల యాలం

రైల్వేరోడ్డు పడమరభాగం - పుష్పగిరిమఠంభూమి

సర్వే నెం. 252 రు యం. 0-36 సెంట్లు భూమిని శ్రీ పుష్పగిరి మఠంవారు 31—8—45 తేదీ సాయంత్రం 4 గం॥లకు స్థలంవద్ద బహిరంగంగా వేలం వేయుదురు. యీలం క్రింది షరతులకు లోబడియుండును.

(1) పాట పెట్టదలచుకొన్నవారు యేజంటువద్ద రు 200 లు డిపాజిట్టు చేయవలెను. (2) మొత్తం భూమి ఒకేసట్టుగా వేలం వేయబడును. యేజంటుకు ఎక్కువపాటసరియైనదికాదని తోచినయెడల, అట్టిపాటను అంగీకరించకపోవుటకు హక్కున్నది. (3) ఎక్కువపాటతో గెలుపొందిన పాటదారు విక్రియ మొత్తంలో నాల్గవవంతు వెంటనే అక్కడనే చెల్లించవలెను. కొదవమొత్తం నెలరోజులలోపల చెల్లించవలెను. అట్లు చెల్లించనియెడల పాటదారుకట్టిన డిపాజిట్టు, పాటమొత్తంలో నాల్గవభాగంతోసహా మఠమునకు చెందుటయేగాక మరుయాలంలో తగ్గిన మొత్తమునకు హెచ్చుపాటదారే బాధ్యుడగును. (4) రిజిష్టరు ఖర్చులు పాటదారే భరించవలెను. మిగతా వివరములు నావద్ద తెలుసుకోవచ్చును.

శంకరమఠం, నెల్లూరు. 17—8—45.

నిమ్మగడ్డ సుబ్బయ్య
పుష్పగిరిమఠం యేజంటు.

హోల్ సేల్ జవుళి వ్యాపారం

ట్రంకురోడ్డు, నెల్లూరు.

★

కోమల విలాస్ ప్రక్కన మిద్దెమీద

టి. రాధాకృష్ణయ్య


కామినియా నూనె (రిజిష్టర్డు)

శిరోజములకు, మెదడుకు అద్భుతమైన శాస్త్రోక్తమగు తలనూనె.



వెంట్రుకలు రాలిపోవుటను నివారించును. తలను, మెదడును చల్లపరచి, వెంట్రుకల మొదళ్లను గట్టిపరచును. శిరోజములకు అందమును కాంతిని కలిగించి సుగంధ పరిమళము వలన మనమునకు సౌఖ్యమొసంగి తృప్తిపరచును.

ఓటో దిల్ బహార్ (రిజిష్టర్డు)



ఆకర్షణీయమును ప్రజానురంజకమునగు ఈ వాసనద్రవ్యమును వాడుకొని మీరును మీ సహవాసులును ఆనందమునొందుదు.

సువాసన నొసగుటయందు అసమాన ప్రఖ్యాతిని చిరకాలమునుండి గడించియున్న యీవాసన ద్రవ్యమును కొన్నిబొట్లు మీ చేరుమాలుపై చల్లుకొనినచో చుట్టు ప్రక్కలెల్లల ఘుమ ఘుమ మనోహర వాసనను వెదజల్లును.

శుభ్రమైన అత్యుత్తమమైన సబ్బులు.

Sole Agents: Anglo-Indian Drug & Chemical Co., BOMBAY 2

నోట్ల కేసు

నోట్లకేసు వివరమేమిటంటే నెల్లూరు వస్త్రేశ్వరీపేట కాపురస్థుడు రాజరత్నం వగైరాలు 1 రెస్ని నోట్లుచేసి ఒకటికి రెండింతలు, మూడింతలు యిస్తామని యితరులదగ్గర కొంతకొంత డబ్బు తీసికొని వరం దానికిబదులు పైనాక్రిందా నోట్లున్న, మధ్యన తెల్లకాగితాలుగలకట్టలు కట్టిస్తుండగా, మధ్యలో పోలీసువాళ్ళొచ్చి పట్టుకున్నట్టున్నా అసందర్భంలో డబ్బుపోగొట్టుకున్నవారు తప్పించుకొని వెళ్లిపోతున్నట్లున్ను. కొందరు పోలీసులు, యీ ముద్దాయిలు, షరీకయి యీవిధంగా కొంతకాలంగా చేస్తున్నట్లు ప్రాసిక్యూషనువాదము.

1944 ఆగస్టులో పత్రికమరిపోర్టు నెల్లూరు ఉత్తర జనస్థానంకు ఎదుటి కాఫీహోటలుదారు కరుణాకర నాయుడనే ఆతను రిపోర్టుచేశారు. దానిమీద నెల్లూరు పోలీసువారు సి. ఐ. డి. డిపార్టుమెంటుకుపంపగా సి. ఐ. డి. ఇన్స్పెక్టరు యం. వి. రామారావు, సబ్ఇన్స్పెక్టరు దూరం సూర్యనారాయణమూర్తిగార్లు వచ్చి అదిమొదలు విచారణ ప్రారంభించారు. ఇలాంటి కేసులు అనేకంగ జరిగినట్టు తెలిసికొని 14 కేసులుమాత్రం విచారణలో బయటకుతీశారు. ఇవే ప్రస్తుతం విచారణ జరుపబడేవి. ఇవి నెల్లూరు, గుంటూరుజిల్లాలో జరిగినవి. ఈకేసులో 26 మంది ముద్దాయిలుండగా దర్మిలాన గుంటూరు ఒక పోలీసు హెడ్‌కానిస్టేబుల్ ఏ. బాలయ్య చనిపోయినాడట.

ముద్దాయిలు

నెల్లూరు

1. కేశని రాజరత్నం (వస్త్రేశ్వరీపేట) 2. మల్లెందాక వెంకయ్య (డిటో) 3. అల్లం సుబ్బయ్య (డిటో) 4. జంగం అంకయ్య (దర్గామిట్ట) 5. కందికట్టు సుబ్బయ్య (కామాటివీధి) 6. గూడూరు వెంకట సుబ్బయ్య (హోటల్‌కీపర్-పొగతోట) 7. మూలం కోటయ్య (నవాబుపేట) 8. వెంబులూరు వెంకటరెడ్డి (అప్పయ్యకంభ్రిక) 9. పామూరు వర్ధారెడ్డి (బురాకపురు) 10. అళహరి సోములు (రామాయపట్నం) 11. తుమ్మల వెంకట్రమణయ్య (కావలి) 12. నక్కా బాలయ్య (సింగరాయకొండ) 13. ఉమడమ సుబ్రహ్మణ్యం (దారివారిపీధి) 14. యంత్రవల్లి సుబ్రహ్మణ్యం (ఇనమడుగు) 15. పేరూరు జగన్నాధం (సైదాపురం) 16. జంపన ఆదినారాయణ (నడుకూరు) 17. మద్దూరు రంగనాయకులు

గుంటూరు

18. గొట్టిపాటి నాగయ్య (బాపట్ల)
19. మొక్కపాటి రామయ్య (గుంటూరు)

పోలీసులు

20. బి. జె. దేవరాజ్ (సబ్‌ఇన్స్పెక్టరు) 21. నె. 1122 రు ఏ. బాలయ్య (గుంటూరు రిజర్వు జమేదార్) 22. నె. 384 రు వంగోలు బాబీజా (గుంటూరు రిజర్వు పోలీసు) 23. నె. 1536 రు జి. శేషయ్య (గుంటూరు లోకల్‌పోలీసు) 24. నె. 779 రు గౌస్‌మొహిద్దీన్ (నెల్లూరు పోలీస్) 25. నె. 609 రు ఏ. సుబ్బయ్య (గూడూరు లోకల్ పోలీస్) 26. నె. 753 రు కె. రామచంద్రయ్య (నెల్లూరు లోకల్‌పోలీస్).

విచారణలోనున్న కేసులు

పోగొట్టుకున్నవారు	పోగొట్టుకున్న మొత్తం
1. కరుణాకరనాయుడు నెల్లూరు ఉత్తరజనస్థానంకు హోటలు కీపరు	రు. 800 లు
3. సలగంశ్ల సుబ్బరామిశెట్టి వస్త్రేశ్వరీపేట-నెల్లూరు	500
3 యజ్ఞమూర్తి సుబ్రహ్మణ్యం నెల్లూరుకోర్టువద్ద కాఫీహోటల్	600
4. రావి వీరపనాయుడు, పామూరు.	300
5. పల్లంరెడ్డి సుబ్బరామిరెడ్డి పంటపాలెం	1100
6. వెలంపల్లి వెంకటేశ్వర్లుశెట్టి నవాబుపేట-నెల్లూరు	250
7. పేరూరు వెంకటనర్సింహముశెట్టి కందుకూరు	460
8. శీలం శేషయ్య, సింగరాయకొండ	560
9. దుగ్గిరాల కుటుంబరావు గుంటూరు	1342
10. కొత్త రాములు, గుంటూరు	600
11. చింతా కృష్ణారెడ్డి, మినగల్లు	1500
12. శీలం పేరయ్య, బాపట్ల	540
13. చీమెల్ల సుబ్బరాయుడు సిద్ధనకొండూరు	1520
14. కె. సుబ్బారావు	250

ఈకేసు హైకోర్టులో ట్రాన్సుఫరుకు పిటీషను పెట్టగా డిస్ట్రిక్టు మేజిస్ట్రేటు వద్దని పెట్టుకోమని 16 తేది తోసివేశారు. కేసు 21 తేదికి విచారణ వాయిదా కాపడిలో. —మావిలేఖరి

నెల్లూరు చీట్లాట కేసు

13 తేది మొబైలిస్టాను వెందికోర్టుకు విచారణ కొచ్చింది. హోటల్ కీపరు కేశవులు డబ్బులేకుండా 304 ఆడుకునేట్లుంటే రావయిస్తానసెప్పి యిచ్చాడని, వేమసాని రామానాయుడు, గిరియప్పనాయుడు, రాజగోపాలరెడ్డి, రావిళ్ల లక్ష్మీనరసింహులు నాయుడుగారలు తమాషాగా ఆడుకున్నారనచెప్పారు.

సబ్‌ఇన్స్పెక్టరు అప్పారావుగారు చెప్పడంలో 710 కానిస్టేబుల్‌ద్వారా వార్తరాగా పంచాయితీంతో రావువెళ్లానని, చీట్లు ఆడుతుండి ముద్దాయిలు తమ్ము చూచి డబ్బు దానిమీద పడవేసి లేచారని, దానిమీద వున్నడబ్బు యీక్రింది లెక్కప్రకారం తమదేనని ముద్దాయిలు ఒప్పుకున్నారని చెప్పారు.

డబ్బు వివరం.

1.	రావిళ్ల లక్ష్మీనరసింహానాయుడు	11-14-0
2.	పంగాని వీరారెడ్డి	11-12-0
3.	పూసా సీతారెడ్డి	14-15-3
4.	వేమసాని రామానాయుడు	16-11-4
5.	యరబోలు ఆదిశేషయ్య	11—8—3
6.	పురిని రాఘవరెడ్డి	1—0—0
7.	అల్లూరి శ్రీపతినాయుడు(పికోట కరణం)	6—8—0
8	పెమ్మసాని గిరప్పనాయుడు	20—0—3
9.	లక్కాకుల రోశయ్య	0—7—3
10.	అమరా చినరామయ్య	0—10—3
11.	కాటూరు రాజగోపాల్‌రెడ్డి	4—14—6
12.	వందెవ్వపల్లి నాగిరెడ్డి	1—3—6
13.	పొరంగం సుబ్బయ్య	0—0—3

హోటలుకీపరు కేశవులుమీద కేసు దాఖలుచేశారు. రిమెన్సుకు 20 తేదికి వాయిదా. తక్కిన ముద్దాయిల తరఫున హైకోర్టులో ట్రాన్సుఫరు పెడతానని వకీలు అన్నదాత అదినారాయణయ్యగారు కోర్టులోచెప్పగా నూరేసిరూపాయలజామీనీతీసుకొని సెప్టెంబరు 3 తేదికి వాయిదా వేశారు. —మావిలేఖరి.

ఆదివెలమసంఘం - నెల్లూరు

యీ నెల 1 తేదిన పైసంఘ కార్యవర్గ సమావేశం గూడూరులోకూడి రాజేంద్రరావుగారి అకాలమరణానికి సానుభూతి తెలిపారు.

పెండ్లికట్నములు.

ఈదూరు కొల్లు వెంకటనాయుడుగారు తన కుమార్తె వెంకయ్య. వెంకటసుబ్బరామానాయుళ్ళకు పైనంపురం కామమ్మ. ముక్కెర రమణమ్మగార్లతో యిచ్చి వివాహముజరిపిన సందర్భమున వెంకటనాయుడుగారు సంఘమునకు రు 25 లు కట్నమిచ్చిరి.

బ్రహ్మదేవం ఉరందూరు వెంకటరామకృష్ణయ్యగారికిని వల్లాయపాలెం పంచేటి కామేశ్వరమ్మగారికి వల్లాయపాలెంలో వధువింట 12 తేది జరిగిన వివాహ సమయమున వధూవరుల పక్షమున చెరి పదిరూపాయలు కట్నమిచ్చిరి.

పైవారి ఔదార్యమునకు కృతజ్ఞులము. వధూవరులందరకు మా ఆశీర్వాదములు.

తూపిలి పార్థసారథి, కార్యదర్శి.

నెల్లూరు ముచ్చట్లు

(2-వ పేజీ తరువాయి)

సిస్త్రూ పటమైన అధికారంగల జాతీయప్రభుత్వం రేపటి యిది ప్రచారాలన్నాయి.

* * *

నెల్లూరులో రెడ్డిహాస్టలు ప్రారంభమైంది. వివరాలు వి. సి. రెడ్డిగారివల్ల తెలుసుకోండి:

* * *

ఇంగ్లండులో లేబర్‌పార్టీ విజయఫలితంగా ఇండ్డిలో లేబర్‌పక్షానికిన్నీ, టోరీపక్షానికిన్నీ కల్లంగట్ల పాటే విషయంలో మాత్రం ఐక్యత కుదిరింది. దీనిఫలితం యీ సంవత్సరం తలకాయలు పగలవని అనుకోవచ్చు. ఈ ఐక్యత అన్నివిషయాల్లోనూ పెంపొందాలని ఆశిస్తున్నాము.

*

వర్ధమానసమాజంవారి టాగూరువర్ధంతిలో కస్తూరిదేవి విద్యాలయంబాలిక సి. హెచ్. క్రిస్టియానా సరోజినీ రెండోబహుమతి పొందింది.

* * *

నేషనల్ వర్ణిలివషణవారి ఆధ్వర్యాన 12 తేదీ కుస్తీపందెములు జరిగినవి. ఫౌలా కుస్తీలో ఫౌలా గోవిందరావుకు అర్జునసింగుకు జరిగిన పోటీలో గోవిందరావుగెల్చారు. కొల్లాపూరు ఫుట్‌బాల్ ఫైల్‌మాజాకు మహమ్మద్‌నగర్ బాబూరావుసింగ్‌కు జరిగిన బడాకుస్తీలో ఫుట్‌బాల్ ఫైల్‌మాజా రెండో ఆతన్ని రెండు మార్లు సీట్‌చేశాడు. కేవలం యంత్రబలాలమీద ఆధారపడ్డ యీ దినాల్లలో యిలాంటి కుస్తీల పోత్సహించక పోవడం విచారకరం. ప్రజలు యీ విషయాల్లో శ్రద్ధతీసుకోవలెను.

* * *

కావలి వాస్తవ్యులు దొడ్లరామాయణ గ్రంథకర్త కొల్ల వెంకట్రామిరెడ్డిగారు కావలిలో గ్రంథాలయ భవన నిర్మాణార్థం రు 2500 లు దానమొసగిరని వినుటకు సంతోషం. యీ గ్రామంలో యింత మొత్తం యేకార్యానికీగాని యిప్పటి కెవ్వరూ యివ్వలేదట. యిదేగదా ధనానికి సార్థకత.

* * *

8 తేది అన్నరెడ్డం గోవిందురెడ్డిగారి అధ్యక్షతన జరిగిన గుడ్లూరు కిసాన్ సభలో పీటకున్న కరువును తెలుపుతూ సక్రమంగా పంపకం చేయించమని తీర్మానించారు.

* * *

5 తేది జరిగిన సింహపురి వ్యాయామమండలి సామాన్య మహాజనసభలో సుందరరామరావుగారిని అధ్యక్షులుగను బొమ్మా కేశవులుగారినుపాధ్యక్షులుగను పి. పుల్లయ్య, కె. యస్. రంగస్వామిగార్లను కార్యదర్శులుగను ఎన్నుకున్నారు.

* * *

15 తేది విద్యార్థి కాంగ్రెసువారు పెన్నేరుకంటి రాఘవయ్యగారధ్వర్యాన మహాదేవదేశాయి వర్ధంతి జరిపారు.

* * *

పాల్లపల్లి కేశిరెడ్డి ఆదిశేషారెడ్డి లైసెన్సులేకుండా గుడ్డలమ్మాడని రు 200 జరిమానా విధించారు.

• • •

కొత్తహాల్లో 23 రాత్రి ద్రౌపది మానసంరక్షణ నాటక సందర్భంలో నెల్లూరు పోస్టలుసూపరెంటు ఆఫీసుక్లర్కు చింతం రామిరెడ్డి, వి. ఆర్. కాలేజి ఇంటర్ సీనియర్ స్టూడెంటు చల్లావల్లి రోశిరెడ్డిగార్ల గూడూరు కృష్ణారెడ్డి, కొట్టాడని నవాబ్‌పేట పోలీసు దర్యాప్తుచేస్తున్నది.

వెంకటగిరి కేసులు

పంజాంగ్రామచెర్వుమీద 146 పూడగ కట్టలు కొట్టినారని 11 మందిరైతులమీద పెట్టిన పోలీసు రుజావుకాలేదని వెంకటగిరి సబుమేజస్ట్రేటుగారు 21 తేదిన కొట్టివేసిరి.

* * *

చిలమన్నూరు అడివిలో వాసాలు కొట్టినారని 12 మంది కోటంబేటిరైతులమీద పెట్టబడినపోలీసు రుజువుకాలేదని వారిచెట్టకనే 21 తేది కొట్టివేసిరి.

పై రెండుకేసులలోను రైతుల పక్షమున వకీలు కె. యల్. నారాయణరావుగారు వాదించిరి.

* * *

మాటుమడుగుకేసు 24 తేదీకి వాయిదా వేయబడియున్నది. —మా. వి.

పెళ్ళిళ్ళ పురాణం

చిత్రగుప్తుడు

గొట్టిపాటి పుల్లయ్యనాయుడు కొమారుడు ఇంటర్ విద్యార్థి కొండపనాయుడిగారికి రొక్కం రు 25110 లున్నూ భూమి య 8½ క్రయం రు 19000 లు మొత్తం రు 44116 లు యిచ్చారు. అబ్బా! యిద్దరికీ తగ్గినా పెళ్ళికొడుకులగిరాకీ తగ్గేటట్లు కనిపించడంలేదు.

• • •

కాగొల్లపాడు నెల్లూరు శేషురెడ్డిగారి కుమారుడు కేశవరాంరెడ్డిగారికి, బుచ్చిరెడ్డిపాలెం సుబ్బరామిరెడ్డిగారికడగొట్టుకూతురు వెంకటశేషమ్మగారికిన్ని 17రాత్రి పెళ్ళిఏర్పాటు వధువుయింటిలో. అంతావచ్చారు పీటలమీద వధూవరుల కూర్చోబెట్టి మంత్ర తంత్ర రితంగాలన్నీ జరిగి వధూవరుల నిలబెట్టి "మాంగల్యం తంతునానేనా మమ జీవనహేతునా"అనిమంగళసూత్రధారణ కాబోతున్నది. ఇంతలో వధువులన్న అల్లిపల్లి నరందామరెడ్డి నెల్లూరునుండి కాకులోమూకి దౌర్జన్యంగా పెళ్లిఆపేశారు. మాటలేదు, మంతిలేదు, కారణం చెప్పలేదు, ఇదో అంటే ఇదో. పెళ్లికొడుకు వారివర్గమంతా రాత్రి 10 గం॥లప్పుడు తిండి తిప్పలు లేకుండా కుక్కలవలె అవమానభరితులై కాగొల్లపాడు చేరారు.

కారణం విచారించబోతే పెళ్లికొడుకు తలిదండ్రులు తమ ఆస్తిని పెళ్లికొడుకుపేరుతో సెటిల్‌మెంటు వ్రాసియిస్తామని విల్‌నామా వ్రాసినారనే కారణంతో సర్దిపోయినట్లు తెలుస్తుంది. పెళ్లికొడుకువర్గంవారు వరకట్నం 20వేలు తెస్తేనేగాని అడుగుపెట్టము అని చెప్పినప్పుడు? అప్పుడు వారింటికివచ్చినప్పుడు వారు వ్రాస్తానన్న సెటిల్‌మెంటుసంగతి ఎందుకు ప్రస్తావించకూడదు? పోనీ సాయంత్రం 6 గం॥ అనుంచి 10 గం॥దాకా పెళ్ళికొడుకువచ్చి బుచ్చిరెడ్డిపాలెం శివాలయంలో విడిది కూర్చున్నాడే అప్పుడెందుకు అడుగకూడదు? పెళ్లికొడుకును ఎదుర్కొని తీసుకపోయి పెళ్లిపీటలమీద కూర్చోబెట్టి చివరనిమిషంలో యీకారణంతో పెళ్లి నిలపడంమాత్రం కొంచెతన మనసెందుకొన్నదేగాని పెద్దమనిషితన మనిపించుకోలేదు.

అనుకున్న ప్రకారం నెల్లూరు వెంకురెడ్డిగారు 30 వేలు చదివించుటకు డబ్బు తెచ్చారట. ఏర్పాటు ప్రకారం పెళ్లి తన తదనంతరం సెటిల్‌మెంటు వ్రాసి యిచ్చేందట, యీ సిజా విజాలు విచారించుకొనే తడవులేక యీ అకార్యం చేశారని తెలుస్తుంది.

మీరేమన్నావరే ఆస్తిపాస్తులమీద ఆధారపడ్డ పెళ్ళిళ్లన్నీ చివరకు యిదేగతి. రామః రామః! ఏమి చెడ్డకాలమొచ్చిందిరా యీశ్వరా!

అటంబాంబు ప్రళయం

అటంబాంబు బరువు 500 పౌనులు హిరోషిమా, నగసాకీ నగరాలపై మిత్రులువేసిన అటంబాంబులు రెంటివల్ల ఎంతనష్టం సంభవించిందో తెలుసా? జపాను వాల్తా సంస్థ ఆ వివరాలిస్తున్నది చూడండి.

హిరోషిమాలో 60 వేలమంది నాగసాకీలో 10 వేలమంది మరణించారు. హిరోషిమాలో లక్షమంది నాగసాకీలో 2 లక్షలమంది వికలాంగులయ్యారు. ఈ వికలాంగులైన వారిలో దినదినం మరణిస్తున్నారు ఏమాత్రం గాయపడ్డవారైనాసరే, ముందు దిట్టంగా కనిపిస్తారేగాని క్రమంగా బలహీనులై, స్వర్గానికి టపాకట్టారుట! అదీ అటంబాంబుదెబ్బ.

బాంబుపడ్డ ప్రదేశంలో- ఎటుచూచినా బొమ్మిడి మైళ్ల మెదారిమయమే- ఇల్లనేదిలేకుండా అన్నీ కూలిపోయినాయి. రెండు అటంబాంబుల దెబ్బకే 200 వేల మంది ఇల్లులేక అల్లాడుతున్నారు.

నేషనల్ హెరాల్డ్ పునర్దర్శనం.

నెహ్రూ "నేషనల్ హెరాల్డ్" పత్రిక ప్రచురణకు ప్రభుత్వం అనుమతించింది. పేపర్ కోటా కూడా యిచ్చింది. త్వరలో పునర్దర్శనం లభించుతుంది.

1942 ఆగష్టులో ఈ పత్రికా కార్యాలయాన్ని ప్రభుత్వం స్వాధీనపరచుకొని, ఈమధ్య ప్రెస్సును మాత్రం వాపసు యిచ్చేసింది. ఇపుడు పత్రికనడుపుకోవచ్చునని పర్మిషన్ యిచ్చింది.

నాటకాల పురాణం

నక్కుబాయి

కమ్మగా, చల్లగా, హాయిగా, మధురంగా పాడింది సుందరమ్మ నక్కుబాయి. కాని ప్రదమశ్రేణివారికేగాని వెనక బెంచీలవారికి వినరాలేదు. సూరిబాబు ఎందపెద్దధ్వనో. సుందరమ్మది అంత సన్నటి ధ్వని. కృష్ణుడు ఏమీ బాగుండలేదు. రం. కుమారి మామూలేగదా! సూరిబాబు అత్త అతిమాత్రంగా వుంది. వెంకటేశ్వర్లు భర్త స్వభావంగా, కొంచెం అతిగా మాచెర్లకొండారెడ్డి ప్రచురు ఉపన్యాసంమాదిరి కంటె దాటింది. మొత్తానికి సరి తక్కువ 17 తేది నక్కుబాయిలో.

వింధ్యారాణి

ఈమె సింహపురికి రావన్న సి. వి. సుబ్బారావు తాతగారిని కొడుకొనివచ్చి 17 తేది కందుకూర్లో గుంటూరు ప్రెసిడెంటు పాములపాటి వెంకటకృష్ణయ్యగారి అధ్యక్షతన ప్రదర్శించి టోర్టుమైస్కూలుకు ఖర్చులతోను మూడువేలుమిగిలించినందుకు ధన్యవాదాలు. యిది బెనిఫిట్ నాటకంగాబట్టి విమర్శలకంత చోటులేదు. అయినా ఒకమాట. తన వయసునుబట్టి పాత్ర నిర్ణయంచేసుకోవటం సుబ్బారావు గారి అధిక్యతకు నిదర్శనం. స్త్రీపాత్ర పురుషునిచేత వేయించడమే ఆయన అభిమతంకాబోలు? ఆనంతిదేవమేగాక నటనలోగూడా ఏమంత తావి కనిపించలేదు.

రాయబారం

నెల్లూరు మోటారులేబరు యూనియన్‌వారి సహాయార్థం 20 తేది స్థానికనటులచే ప్రదర్శింపబడ్డది. మన రెమ్మూరు, కేసరి, సోమిశెట్టి ప్రభృతులు నటకులు. రాయబారఘట్టం బాగా రక్తికట్టింది. ఖర్చులు పోను వెయ్యిమిగిలింది. —చిత్రగుప్తుడు.

ధన్యవాదములు

యూనియన్ సహాయార్థం శ్రీకృష్ణ రాయబార నాటకము నాడించుటకు తోడ్పడిన వారందరికీ ఇదే నా కృతజ్ఞతాపూర్వక వందనములు. సహాయపడిన వారిలో కొందరుముఖ్యులు.

1. కలకూర సుబ్బారెడ్డి 2. రామా క్రిష్ణయ్య 3. కలకూర వెంకురెడ్డి 4. షేక్ ఖదర్‌సాహెబ్ 5. ఎ. వి. రత్నం 6 పి. బాబూరావు 7. కె. రామారావు 8. ప్రసాద్‌సింగ్ 9. బి. సుబ్బసింగ్ 10. షణ్ముఖం మొదలియార్ 11. వై. గోపాల్ 12. ఎస్. జానీసాహెబ్ 13. వి. పాపయ్య 14. సి. వెంగయ్య 15 కోటయ్య 16. కె. సుబ్బారెడ్డి 17. కె. సుబ్బరామిరెడ్డి 18. వి. వెంకటసుబ్బయ్య 19. మల్ల వెంకయ్య 20. లక్ష్మణసింగ్ 21. వెంకటరెడ్డి ఇంకా పేర్లున్నవి. ఇప్పటికే చట్టి పెరిగినందున ఇంతటముగించినాను.

నజీరియా బస్‌సర్వీస్‌లో కొంతమంది ఏనిమిది టిక్కెట్లు అమ్మి సహాయము చేయబోతూవుండే వారిని అమ్మనీయకుండాచేసిన కొంతమందివున్నారు. అయితే వారివల్ల ఏమియు కాలేదు.

మహమద్ ఇబ్రహీంసలాం,
కార్యదర్శి, నె ఉ. మోటార్‌లేబర్ యూనియన్

నాయుడుపేట బోర్డు

—///—

జూలై 30 తేది పంచాయతీబోర్డు మీటింగు ప్రెసిడెంటు, వైస్ ప్రెసిడెంట్ల యెడముఖం పెడముఖాలతో ప్రారంభమైంది.

'కల్తీ నివారణచట్టం' అమలుపరచాలని బోర్డు తీర్మానించినా ఫలితం, సాయిబయ్య నెయ్యిల నెన్ని హితులే, పాలు, పెరుగు, నేయి కల్తీవ్యాపారం సాగిస్తుంటే చట్టుకొనచేసిరు చెప్తారు. హాజమెంటు తరఫున ప్రెసిడెంటు, సాయిబయ్యమెంటు వకాల్తా ఉపాధ్యక్షులు తీసుకొని, ఈ బడి యిరువర్గాలు దుప్పూరికలడం బాగుండదు.

బోర్డుమొహాన తెంటోతాడి 'పెద్దు ప్రాయశ్చిత్తం' చూడడం పొరబాటు. —జ. వి.

ఆంధ్రరాష్ట్ర పత్రికా సంపాదకసభలు

బెజవాడలో రేపు, ఎల్లుండి వైభవోపేతంగా జరుగనున్నాయి.

సభాధ్యక్షులు శ్రీ కాశీ సుబ్బారావుగారు, ప్రారంభకులు శ్రీ పొన్నంగడ్డ సత్యనారాయణగారలు. పత్రికా ప్రదర్శనోత్సవ అధ్యక్షులు శ్రీ కాజూరి వెంకటేశ్వరరావుగారు. ఇంకా పలువురు ప్రముఖుల ఉపన్యాసాలు. గానసభ యిత్యాది ప్రోగ్రాములు వున్నాయి.

నెల్లూరు విద్యార్థి కాంగ్రెస్

నెల్లూరుపట్టణ విద్యార్థి కాంగ్రెస్ సభ్యులు శ్రీ కె. యల్. సింహాగారి అధ్యక్షతన 22 తేదీ సమావేశమై ఎ. సంజీవరెడ్డిని అధ్యక్షులుగను, గౌసుద్దీనును ఉపాధ్యక్షులుగను, యస్. వి. రమణారెడ్డిని ప్రధాన కార్యదర్శిగను, దానం, కె. వి. రమణారెడ్డిగారలు సహాయ కార్యదర్శులుగను, మరి తొమ్మిదిమంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకొన్నారు. జిల్లాసభ సెప్టెంబరులో జరుపుటకు తీర్మానించారు.

పోస్టు కంప్లైయింటు

దామరమడుగు పోస్టు వారిలేమఱకం కాల్వ వెంకయ్య నాయుడుగారికి మేముంపుచుండె పత్రికను సక్రమంగా అందజేయడంలేదని తెలుపుతున్నారు. సూపరెంటుగారు కాస్త విచారించండి.

—మేనేజరు, జమీన్ రైతు.

ఆంధ్ర నాయకీమణి

శ్రీమతి టి. కె యశోదాదేవి

ఈమె గానసభ త్వరలో నెల్లూరు పురమందిర మందు జరుగును

తేదీకై నిరీక్షించుడు.

★ రుద్రమదేవి ★

తేదీ మారింది

ఆనరబుల్ జస్టిస్ పి. వి. రాజమన్నారునాయుడు గారు రేపు 25 తేది అనివార్యంగా రాలేకపోయినందున వారు వచ్చుటకు వీలయిన 8-9-45 తేదీకి ప్రదర్శనము మార్చబడినది. టిక్కెట్లు ఆ తేదీకి చెల్లుతవి. అనివార్యమార్పుకు క్షమించండి.

నే. శ్రీకృష్ణమూర్తి.

కావలి డిస్ట్రిక్టు మునసబు కోర్టులో.

[O. P. 27/45

పిటీషనరు: తిమ్మావర్జుల సుబ్బలక్ష్మమ్మవల్ల పీలు నామాద్వారా ఆస్తిరెంకిన వారసు తిమ్మావర్జుల జయలక్ష్మమ్మ

రెస్పాండెంటు: తిమ్మావర్జుల నరసింహమూర్తిగారు

యీనెంబరున పిటీసనరు వారసు సర్టిఫికేటు యివ్వవలెనని పిటీషను దాఖలుచేసుకొన్నందున మీకు నోటీసుకునాను 24—9—45 తేదీకి వాయిదాపేశినారు. ఆరోజు పగలు 10 గంటలకు కోర్టుకు హాజరై మీసంగతి అక్షేపణ తెలుపుకోనేది.

కావలి } దవాలి రామయ్య బి.ఏ. బి.ఎల్.
22—8—45 } పిటీషనరు వకీలు

కావలి డి. ము. కోర్టులో:

E. P. 145/44. అసలు 40/1943.

వాదిగారు: రాజా పామగంటి పార్థసారథి రామసింగారు.

ప్రతివాదులు: 13. మేనకూరు సుబ్బారెడ్డి. 16. సుంకు వెంకటసుబ్బమ్మ. 17. బెజవాడ సుబ్బమ్మ. 18. ముత్తరాజు వెంకటసుబ్రహ్మణ్యం. 21. ముంగమూరు సిద్ధిరెడ్డి. 22. వారణాశిరామకృష్ణశాస్త్రి

యీనెంబరున డిక్రీ సొమ్ముకుదాఖలా నాగిసబుద్రం క్రోత్రియమును యీలం వేయించవలెనని వాదిగారు కోరినారు. మీకు నోటీసుకునాను 17-9-45 ది వాయిదాపేయబడియున్నది. అక్షేపణయున్న వాయిదారోజు పగలు 10 గంటలకు తెలుపుకోవలసినది.

వంగోలు కృష్ణారావు, వాదిగారి ప్లీడరు.

వార్తలు

కేంద్ర శాసనసభలో కాంగ్రెస్ శాసనాయకుడుగా వుంటున్న అబ్దుల్ ఖయ్యూంగారు ముస్లింలీగులో చేరారు. ఎంతమాట!

పాటిల్ బొంబాయి, నెహ్రూ సంయుక్తరాష్ట్రాల ఖన్నార్ మధ్యరాష్ట్రాలలో కాంగ్రెస్‌పై నిషేధం తొలగించబడింది. కాంగ్రెస్ బస్తులు కాంగ్రెస్‌కు వప్పగిస్తున్నారు.

ఇతర రాష్ట్రాలకుగూడ యీ మార్గాన్నే వప్పుకు క్రొత్తకాదయా.

రోజు రష్యాకు లొంగివచ్చునని ఒక దర కల్పితమైంది: కాని రష్యాపత్రిక రెడ్‌స్టార్ "1916 నుండి రోజు జపానాప్తులు" అని వ్రాన్నదే రెడ్‌స్టార్ వింటింబడంతో, అట్టి అవకాశంలేదని తెలంచవచ్చు:

జపాను సరిగా లొంగదా?

మిత్రులు ఆదివారంనాడు జపానుగడ్డపై విజేతలుగ అడుగుపెట్టనున్నారు.

"మిత్రులు విజేతలుగా, జపానుగడ్డపై అడుగు పెట్టనున్న సందర్భంలో రాజాజ్ఞనుల్లంఘించి, కొందరు సైనికులు ఓ కొంటారేమో అట్టి పరిస్థితి వస్తే ద్రుష్టరావటె మిత్రులు అని జపాను రేడియో అన్నది. జపా లక్షసంఖ్యాకులైన సైనికులు రాజాజ్ఞనుల్లంఘించి పుటారని ధైర్యంచెప్పిందిగూడా.

ఈభయం వారికి అంతకుముందే వుండిగాబట్టి ఏటుపోయి ఏటువచ్చునో అని మిత్రులు అటందాంబు జాగ్రత్తగా అడుగుబెట్టనున్నారట!

జపాను హృదయంలో వశ్యాత్తాపమున్నట్లులేదు. ఈ లొంగుబాటు మాటలన్నీ మాయమాటలౌతాయని సందేహించేవారు లేకపోలేదు. వారంరోజులలో ఆ కథా తెలుస్తుందిగా అత్రమెందుకు?

సోవియట్, మంగోలియను సైన్యాలతో కైనా కమ్యూనిస్టు సైన్యాలు మిలాఖత్తయి పెకింగుకు మాడుమైళ్ల వాయవ్యంగావున్న కలాను మీదకు పోయినాయి.



జెమినివారి 'కన్నమ్మ - ఏలా - కాదంలో'

యం. యస్. సుందరీబాయి - యం. కె. రాధ

నెల్లూరు వినాయకలో

24-8-45 నుండి ★ రెండోవారం

పాదుక (తెలుగు)

సి. యస్. ఆర్. — కన్నాంబ — అద్దంకి — బందా

తరువాత చిత్రం :— 'తక్‌దీర్' నర్గీసు, చంద్రమోహన్, మోతీ.

అమ్మయొయ్యో!

★ కుష్ఠు- భయపడకండి.

—17 సంవత్సరముల పరిశోధన ఫలం.—

18 దినములలో కుష్ఠురోగం, రోగ తీవ్ర బూర దారు. పొక్కి పవామేహములకు మా 'రిత్తిన్తు లెప్పర్ క్యూర్' వాడండి. 18 దినములలో క్రిమి లాగు ఫలితం. వివరములకు: లక్ష్మి అండ్ కో., హెడ్డాఫీసు వార్తెరు R. S. బ్రాంచిలు: (1) మెయిన్‌రోడ్డు, రాజమండ్రి, గాంధీనగర్ బెజవాడ (3) శహాయిపెట్టి 187, మదరాసు. (4) 1058 మహబూబ్‌బజారు, సికింద్రాబాదు. (5) రాణీహాట్, కటకం.

శుద్ధ ఖద్దరువస్త్రాలయం

★

వినాయకసినిమా ఎదుట, నెల్లూరు.

ఇందులో పొందూరు రకములు, సిల్కు రకములు కొత్తరకములలో దొరకును.

సాధు సుబ్బరాయుడు శెట్టి, ప్రొప్రయిటరు.

రాత్రి కురిసినవారో ★ క్రియ గంటలో వీర్యవృద్ధిగలిగించు దివ్యౌషధము ★ కె. పుల్లయ్య & బ్రదర్సు, బెజవాడ.

THE WARDEN

Insurance Co., Ltd.

★

మళ్ళీ విజయము పొందినది.

1944 సం॥లో వ్యాపారము అంతకు పూర్వముకన్న మించిపోయినది.

వ్యాపారము చేతికివచ్చినది రు .1,21,57000
వ్యాపారము వొప్పుకొన్నది రు 1,04,77000

ఈ రికార్డు వ్యాపారమువల్ల వార్డన్ కంపెనీని గొప్పకంపెనీలలో చేర్చబడమైనది

అధ్యక్షుడు: సర్. చినుభాయి మాధవలాల్ (బారనెట్)
మేనేజింగ్ డైరెక్టరు: ఎస్. హెచ్. తక్కర్
ఏజన్సీ మేనేజరు: ఎమ్. సుందర్‌రాం‌శెట్టి

ది వార్డన్ ఇన్సురెన్సు కంపెని లిమిటెడ్.,

"వార్డన్ గృహము" సర్. ఫెరోజిషా మెహతారోడ్డు, బొంబాయి.

★ కె. హనుమంతరావు, ఇన్సుపెక్టరు, రయిలురోడ్డు, నెల్లూరు.

మదరాసుబ్రాంచి: ఎమ్. రామారావు, B. A. B. L. బ్రాంచిమేనేజరు. 79, AB. కంబాడాసుపీధి, జి. టి. మదరాసు. ★

★ జనరల్ కమర్షల్ ఏజన్సీ స్పెషల్ ఏజంట్లు. సుబేదార్‌పేట, నెల్లూరు.

Printer, Publisher & Editor: N. V. Rama Naidu, The Zamin Ryot Power Press, Danduvari St, Nellore (S.I.)